**అజిత్ పవార్‌కు భారీ ఊరట**

న్యూఢిల్లీ, డిసెంబర్7 (ప్రజాజ్యోతి): డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్‌కు భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్ల విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసింది. అజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ

మిగతా1 2లో..

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం**

తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు

న్యూఢిల్లీ, డిసెంబర్7 (ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది.

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 08 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 210 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం

ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా

**జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**



హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు.'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ.15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం బంగారం ఇస్తమని దగా చేసింది' అని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు సభలో పాల్గొన్నారు.

## సిఎస్ శాంతి కుమారితో కెప్టెన్ అజయ్ భేటీ

హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఎయిర్ షో ఆయన నేతృత్వంలో జరగనున్నది.



## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?

కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు

ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు

కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు



- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?
- నిరూపిస్తే...ఢిల్లీలో నడి బజారులో క్షమాపణలు చెబుతా
- బిజెపి అధ్యక్షుడు నడ్డాకు ఇఎం రేవంత్ సవాల్
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ
- మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతది
- కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం
- పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా
- తెలంగాణను అగ్రభాగానా నిలుపుతా
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ ఆసక్తికర పోస్ట్

నల్గొండ,డిసెంబర్7(ప్రజాజ్యోతి): ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి,

మిగతా 2లో..

## తెలంగాణ సిగలో మరో మణిహారం

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం
- మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రం దిశగా అడుగులు
- 2025 మార్చినాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తికి సన్నద్ధం
- జాతికి అంకితంచేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్7(ప్రజాజ్యోతి): తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో

మిగతా 2లో..

## ప్రజాపాలన దినోత్సవాలు

9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం

ప్రజాపాలన విజయోత్సవాలు

పివి మార్గ్‌లో ఫుడ్ ఫెస్టివల్



హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి

మిగతా 2లో..

## మీ పోరాటానికి అండగా ఉంటాం

- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు





హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు

మిగతా 2లో..

### భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

**ఐదుగురు యువకులు జలసమాధి**

భువనగిరి, డిసెంబర్7 (ప్రజాజ్యోతి): చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు

మిగతా 12లో..

### మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!





హైదరాబాద్, డిసెంబర్7 (ప్రజాజ్యోతి): తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది.

తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని

మిగతా 2లో..

## అంబేడ్కర్ వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి

గవర్నర్ ఆమోదంతో ఉత్తర్వులు జారీ

మూడేళ్లపాటు కొనసాగనున్న ఘంటా

సిఎంను కలిసిన ఘంటా చక్రపాణి



హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. ప్రభుత్వ సిఫారసుతో ఆయన నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. దీంతో కరీంనగర్ జిల్లా వాసికి అరుదైన గౌరవం

మిగతా 12లో..

## నిర్మాత దిల్ రాజుకు అత్యున్నత పదవి

తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాజ్యోతి): తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ టాప్ నిర్మాత దిల్‌రాజును తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఈ పదవిలో ఆయన కొనసాగుతారు. తెలుగు ఇండస్ట్రీలో భారీ చిత్రాలనే కాదు చిన్న చిత్రాలను నిర్మిస్తూ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహిస్తున్నారు దిల్ రాజు. తెలుగు పరిశ్రమలోకి కొత్తగా వచ్చేవాళ్లను మరింతగా ప్రోత్సహించేందుకు దిల్‌రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్‌ను క్రియేట్ చేశారు. ఈ పేరుతో ఓ వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయబోతున్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా

మిగతా 12లో..

## జిల్లాల్లో అమ్ముడుపోయిన అక్షరమా?

### అక్రమాలకు పాల్పడుతున్న అక్రమార్కుల దగ్గర అమ్ముడు పోయినా ప్రజా అక్షరం

కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ప్రజా జ్యోతి

కొమురం భీం జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలకు చెందిన రైతన్నలు అరు కాలం పండించిన పంటను దళారుల చేతుల్లో కంట అక్రమ తూకాలో మోసపోతున్న రైతన్నలు నిత్యం ప్రతిపక్షంగా ప్రజలపక్షంగా వ్యవహరించాల్సిన పత్రిక వ్యవస్థ నేడు జిల్లాల్లో అక్రమార్కుల అవినీతిపరుల చేతుల్లో అమ్ముడుపోయే పరిస్థితి ఏర్పడ్డ వైనం జిల్లా కేంద్రంలో గల రైతన్నలు ఆరు కాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడంలో తూకం కంట్ట అక్రమార్కుల చేతుల్లో బలి పశువులవుతున్న రైతన్నల పక్షాన అక్షర గళం లేకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్న రైతన్నలు దళారుల చేతుల్లో దగా పడుతున్న రైతన్నల దీని పరిస్థితిపై ప్రత్యేక కథనాలు లేకపోవడం బాధాకరం ఏటికి ఏమైనా కానీ ప్రభుత్వం ప్రజలు కంట్ట తూకం దగ్గర ప్రజలు మోసపోకుండా దళారుల వ్యవస్థల్లో దగా పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అక్రమాలకు పాల్పడుతున్న వారిని ప్రత్యేకంగా గుర్తించి కఠిన చర్యలు చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాశీ,అయోధ్యా నృత్య నీరాజనంలో నటరాజ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు.

బెల్లంపల్లి, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన నటరాజ డ్యాన్స్ అకాడమి నృత్య విద్యార్థులు ఈ నెల 4వ తేదీన జరిగిన సనాతన సాంస్కృతిక సంస్థ వారు కాశీ అస్సి ఘాట్ లో








నిర్వహించిన కాశీ విశ్వేశ్వరుని నృత్య నిరాజనంలో, హనుశ్రీ, శ్రీనికా రాజ్, శ్రీ ఆశ్వీ, శ్రీనిక , షణ్ముఖ ప్రియ, అక్ష్యయని, లక్ష్మి వర్షిణి, సాయి మనుజ్ఞ, శ్రీ వర్షిణి, హన్విక , వైష్ణవి అను విద్యార్థులు పాల్గొన్నారు. 7 వ తేదిన అయోధ్యా లో జరిగిన ఆ సీతారాముని నృత్య నిరాజనం లో ఈ చిన్నారులు పాల్గొని వారి రామాయణ నృత్యంతో అలరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కోర్టు జడ్జి ముకేష్, మాలోతు నవీన్, నృత్య గురువు అర్చన జయప్రకాశ్,విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు. వీరిని మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్,టెక్నో డ్యాన్స్ అకాడెమీ మాస్టర్ హనుమండ్ల మధు అభినందించారు.

## అమ్మ పేరుతో... అనిల్ సమాజ సేవ

**మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సేవలు ఎనలేనివి**
**-అనిల్ అమ్మ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు అభినందనీయం**
**-భవిష్యత్తులో మరిన్ని సేవలతో ముందుకు సాగాలి**
**-జన్మనిచ్చిన తల్లి రుణం సేవతో సాగడం గొప్ప విషయం**
**-అమ్మ అన్న పేరు మీదుగా పలు రకాలుగా సేవలు భేష్ బోథ్ ఎంపిడివో రమేష్**

బోథ్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో శనివారం ఎంపీడీవో ఎల్ రమేష్ పారిశుధ్య కార్మికులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ



మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున చేసే సేవలు చాలా ప్రశంసనియం అని అన్నారు. ముఖ్యంగా ఇలా అమ్మ అన్న పేరు మీదుగా అనిల్ సమాజ సేవలు చేయడం చాలా అభినందించాల్సిన విషయమని పేర్కొన్నారు. అలాగే ఇప్పటి వరకు పలు రకాలుగా సేవ కార్యక్రమాలు చేశారని కొనియాడారు. అంతేకాకుండా ఇటీవల కంటి వైద్య శిబిరం నిర్వహించి పలువురికి కండ్ల అద్దాలు తో పాటుగా ఆపరేషన్ చేయించడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు. చలి తీవ్రత దృశ్య గ్రామపంచాయతీ కార్మికులకు దుప్పట్ల వితరణ చేయడం ఇంత చిన్న వయసులో సమాజం పట్ల ఆలోచిస్తూ సేవా పరంగా ముందుకు సాగడం అనేది అనిల్ గొప్ప మనసుకు నిదర్శనమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో అంజయ్య అసిఫ్,గంగన్న,గంగయ్య,అన్వేష్ తౌటు మరియు సొసైటీ సభ్యులు మరియు గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు

## సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రత్యేకంగా పరిశీలించిన డిఈఓ

నిర్మల్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్7 (ప్రజాజ్యోతి).

గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని కొండపూర్ సేయింట్ థామస్ స్కూల్ లో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఓపికగా




పరిశీలించారు. విద్యార్థులను సంబంధిత ప్రదర్శనలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలన్న కుతూహలం, శోధన, పరిశీలన వంటివి పెంపొందుతాయని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా సొంతంగా ఇటువంటి వైజ్ఞానిక ఆవిష్కరణలు తయారవుతాయని ఆయన అన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 800 మంది విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేశారని తెలిపారు. .ఈ వైజ్ఞానిక ప్రదర్శనల నుండి ఎక్కువ సంఖ్యలో రాష్ట్రస్థాయిలోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలు అమలు చేశాకే సంబరాలు

బెల్లంపల్లి, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

గత ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శనివారం రోజున బిజెవైఎం ఆధ్వర్యంలో బెల్లంపల్లి లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా మంత్రి పదవి కోసం ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారం చేపట్టి సంవత్సరం గడిచినా ఆరు గ్యారంటీలను మర్చిపోయారని విమర్శించారు. రెండు లక్షలు రూపాయలు రైతు రుణాలు మాఫీ చేస్తామని అనేక కొర్రీలు పెట్టి రైతులను మోసం చేశారని అన్నారు. ఎకరానికి 15000 రూపాయలు రైతు పెట్టుబడి ఇస్తామని ఎందుకు మోసం చేశారని నిలదీశారు. కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని వారి నోట్లో మట్టి కొట్టారని తెలిపారు.

పేదలకు ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి 5000 ఇస్తామని మోసం చేశారని అన్నారు. బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ నియోజకవర్గాన్ని అభివృధి చేస్తానని గెలిచి, మంత్రి పదవి కోసం ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఆయన స్థానికంగా ఉండకుండా హైదరాబాద్లో ఏ సి ఇంటికే పరిమితమయ్యారు అన్నారు. కాంగ్రెస్ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆస్తులను, భూములను దోచుకుంటున్నారని, వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల కోసం పని చేస్తున్న భారతీయ జనతా పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, జాయింట్ కన్వీనర్ రాజూ లాల్ యాదవ్, శేషగిరి , మండలాల అధ్యక్షులు రామయ్య యాదవ్, శైలెందర్ సింగ్, సంపత్, భరత్, కల్యాణి, శ్రీనివాస్ , కమల, శ్రావణ్, సంగీత, శేతల్, మండలాల ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ఎత్తివేయాలని బెల్లంపల్లి ఆటోయూనియన్ రవాణా బంద్

బెల్లంపల్లి, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర%శీ% ఆటో యూనియన్ జేఏసీ నాన్ పొలిటికల్ మంద రవి కుమార్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ఆధ్వర్యంలో 7వతేదీన శనివారం మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లు ఓనర్లు అందరూ కలిసి స్వచ్ఛందంగా ఎలాంటి ఆందోళనలు చేయకుండా రవాణా బందుకు మద్దతు తెలపడం జరిగిందని తెలియజేశారు.శనివారం రోజున ఆటోలు బంద్ పెట్టడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పెట్టడం వల్ల కొన్ని వేల ఆటో కుటుంబాలు రోడ్డున పడేపరిస్థితి చోటుచేసుకుంధని ఆటో కార్మికుల జీవనోపాధి పూర్తిగా కోలిపోవడం జరిగిందని అధ్యక్షులు తెలియజేశారు.

బంగారు తెలంగాణలో భవిష్యత్తు లేని ఆటో డ్రైవర్లు

ఇప్పటివరకు 65 మంది ఆటో డ్రైవర్లు చనిపోవడం జరిగిందని కంటతడి పెట్టారు అయిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు అని తెలియజేశారు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కూడా ఇంతటి దుర్గతి పరిస్థితుల్లో ఉన్నామా అని ఆటో డ్రైవర్లు వాపోయారు

ఆటో డ్రైవర్లకు ఆపన్న హస్తం



రవాణా శాఖ మంత్రిగారు సంవత్సరానికి ఒక్కో ఆటో డ్రైవర్కు15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ కూడా ఇంతవరకు నెరవేరలేదు అని తెలిపారు మీరు ఇచ్చే ఆ పదిహేను వేల రూపాయల పథకం నెలకు 1250 రూపాయలు రోజుకు 41 రూపాయి ఇంత పెద్ద మొత్తాన్ని ఏ బ్యాంకులో దాచుకోవాలో మాకు అర్థం అయ్యే పరిస్థితి లేదు మీరిచ్చే 41 రూపాయితో కుటుంబంలో ఎంతమందిని పోషించాలో కూడా అర్థమయ్యే విధంగా లేదు అని స్పష్టం చేశారు, అయ్యా దయచేసి ఆ పదిహేను వేల రూపాయల పథకం మాకు వద్దు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని పూర్తిగా ఎత్తివేయవలసిందిగా కోరారు.

సవాల్ విసురుతున్న ఆటో డ్రైవర్స్

ఇప్పటివరకు జరిగిన ఎలక్షన్లలో ఆటో డ్రైవర్ లేనిదే సంపూర్ణం కాలేదు రాబోయే ఎలక్షన్లలో ఆటో డ్రైవర్ల సత్తా చూపెడతామని సవాల్ చేస్తూ వచ్చే ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూతులకు ఇప్పటినుంచే ఎన్ని ఉచిత బస్సులు వేయాలో ప్రభుత్వం మరియు ప్రతిపక్ష నాయకులు నిర్ణయించుకోగలరని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలతో నెలకొని పట్టణాల వారిగా మరియు మండలాల పరిధిలో నుంచి రాస్తారోకోలు నిరాహార దీక్షలు మానవ హారాలు పెద్ద ఎత్తున చేపడతామని జేఏసీ అన్ని ఆటో యూనియన్ల తరపున అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ జనరల్ సెక్రటరీ సాయిన్ రాజం, ముఖ్య సలహాదారులు బండారి శ్రీనివాస్, బొద్దున సతీష్, గిడ్డ,కమిటీ సభ్యులు గొర్ల అఖిల్, ఉయ్యాల సమ్మయ్య, గోపి, మల్లేష్, కిషోర్ తాండూరు మండలం నుంచి కమిటీ సభ్యులు బండి రామచందర్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి చంద్రశేఖర్, ఆటో డ్రైవర్లు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

హైదరాబాదులోని అగ్రికల్చర్ కమిషనర్ %డ% డైరెక్టర్ బి వి గోపి(ఐఎఎస్ )తెలంగాణ. రాష్ట్రం కి వినతి పత్రం ఇచ్చారు, ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలోని రైతులు అధికంగా పత్తి పంట సాగు చేసుకుంటారని ఇక్కడ రైతులు సిసిఐ లో పత్తి అమ్ముటకు రైతులు వెళ్ళే దళారులు కుమ్మక్కై టోకెన్లు ఇవ్వకుండా బ్లాక్ చేస్తూ రైతులను





ఇబ్బందులకు గుర్తిస్తున్నారని నేరుగా దళారులు పత్తి కొనుగోలు చేస్తున్న తక్కువ రేటు ఇచ్చి సీసీఐ లో కుమ్మక్కై టోకెన్లు తీసుకుంటూ అధిక ధరలకు అమ్ముకుంటూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని గతంలో ఒక రైతు పండించిన పత్తికి గిట్టుబాటు ధర రాక కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని కావున ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా తగిన చర్యలు తీసుకొని పండించిన పత్తి రైతుకు న్యాయం చేయాలని అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను నియమించాలని, రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని విన్నవించడం జరిగింది ఎంసిపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరపున కొరడం జరిగింది.

## దాతల కోరికపై అమ్మ బడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల





అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి వాస్తవ్యులు కీ శే రామ్ నివాస్ జ్ఞాపకార్థంగా తమ్ముడు లక్ష్మి నారయణ్ కొడుకులు దినేష్, మనోజ్, విజయ్, మనుమళ్ళు రాహుల్, విశాల్, నిహాల్ సార్ద కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాట సారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 299వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు దినేష్ శర్మఅమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, యం డి యుసుఫ్,చుట్టాకుల శ్రీకాంత్, ఆరేపెల్లి పోశన్న, కే శబోయిన శ్రీనివాస్, రఘు, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మానసిక ప్రశాంత: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి)

క్రీడలు మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. శనివారం చాంద టీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సిఎం కప్ క్రీడలను జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశం యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని, క్రీడల వలన శారీరక ఆరోగ్యం తో పాటు, మానసికంగా, దృ ఢంగా ఉ ంటామన్నారు. సిఎం కప్ 2024 క్రీడలలో ప్రతిభ కన బరచాలని, జిల్లాకే ఆ దిశగా మండల, జిల్లా స్థాయిలో క్రీడా కారులకు వివిధ క్రీడా రంగాల్లో క్రీడా పోటీలను విజయవం తంగా నిర్వహించాలని అన్నా రు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రతి మండలానికి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్, మండ ల అభివృద్ధి అధికారులు చైర్మ న్ లుగా వ్యవహరించడం జరు గుతుందని, విద్యా శాఖ, అసో సియేషన్ క్రీడల విభాగం షె డ్యూల్ ప్రకారం క్రీడల నిర్వహ ణలో సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, యోగ, వాలి బాల్, ఫుడ్ బాల్ క్రీడలు అలా గే జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బా స్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పా టు మరికొన్ని రకాల క్రీడలు ఉ ంటాయాని తెలిపారు. క్రీడా ప్రాంగణంలో మెడికల్ శిబిరం ఏర్పాటు తో పాటు క్రీడాల ని ర్వాహణలో ఫిజికల్ డైరెక్టర్ల పాత్ర కీలకమని అన్నారు. మం డల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు, జిల్లా స్థాయి లో డిసెంబర్ 16 నుండి 21 వ రకు అలాగే రాష్ట్ర స్థాయిలో డి సెంబర్ 27 నుండి వచ్చే జన వరి 2 వ తేదీ వరకు క్రీడలు ఉ ంటాయని తెలిపారు. ఈ సం దర్భంగా నిర్వహిస్తున్న క్రీడల ను టాస్క్ వేసి ప్రారంభించి, ఆ ల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్య క్రమంలో డి వైఎస్ ఓ వెంకటే శ్వర్ లు, ఎంపిడిఒ, అసోసి యేషన్ మెంబెర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందింపచేయాలి

### గౌహతి ఐఐటి ప్రొఫెసర్ పెంటు హతి.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్7 (ప్రజాజ్యోతి)

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే విధంగా తయారు చేయాలని జాతీయ సైన్స్ ఫెయిర్ పరిశీలకులు గౌహతి ఐఐటి ప్రొఫెసర్ పెంటు హతి అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని కొండాపూర్ సెయింట్ థామస్ హైస్కూల్లో జరుగుతున్న జిల్లా సైన్స్ ఫెయిర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలకు జాతీయస్థాయిలో మంచి ప్రోత్సాహం





ఉందని తెలిపారు ఎందుకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేయలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ చదువుతోపాటు విజ్ఞానం పెంపొందించేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉపాధ్యాయ సంఘాల నేతలు వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## చిట్టి బుర్రల ఆలోచనలు అద్భుతం

### సైన్స్ ఫేర్ లో ఆకట్టుకున్న ప్రదర్శనలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్7 (ప్రజాజ్యోతి):

నిర్మల్ జిల్లా కేంద్రంలో రెండు రోజులు నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్, విజ్ఞాన శాస్త్ర మేళ ఆకట్టు కుంది . విద్యార్థుల చిట్టి బుర్రల ఆలోచనల ఆవిష్కరణలు పలువురిని మంత్ర ముగ్దులని చేశాయి. వ్యవసాయరంగంలో సేంద్రీయ ఎరువులు వాడటం వలన కలిగే ప్రయోజనాలు, ఎకరాకు అధిక దిగుబడి పొందే అవకాశాలను విద్యార్థులు స్పష్టంగా వివరించారు. ఆరోగ్య రకమైన జీవితానికి తీసుకోవాల్సిన పౌష్టికాహార ప్రదర్శనలు మన్ననలు పొందాయి. వాతావరణం కాలుష్యరహితంగా ఏలా వుంచాలి,ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ వాడకం ఆలోచింప చేసింది. జిల్లా అదనపు కలెక్టరు ఫైజాన్ హైమద్ సైన్స్ ఫేర్ ను సందర్శించి ఏర్పాట్లను ప్రశంసించారు.



## కుటుంబ కలహాలతో వివాహిత మృతి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:





భర్త అత్త వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం ఐజ మండలం సంకాపురం గ్రామంలో చోటుచేసుకుంది.మహిళ మృతి పై శాంతినగర్ సిఐ వివరాలు వెల్లడిస్తూ ఉప్పల గ్రామము గ్రామానికి చెందిన అనితకి సంకాపురం గ్రామానికి చెందిన భీమరాయుడు కి సంవత్సరం క్రితం వివాహం చేయడం జరిగినది.వివాహమైన కొత్తలో మూడు నెలలు బాగానే ఉన్నప్పటికీ మూడు నెలల తరువాత తరచూ భార్యాభర్తలకు గొడవలు జరుగుతూ ఉండేవని భర్తకు తోడుగా అత్త ఇద్దరు కలిసి అనితను ఇబ్బందులకు గురి చేసేవారని ఆ క్రమంలోనే గురువారం రాత్రి అనితను భర్త బీమా రాయుడు వేధించి కొట్టడం జరిగిందని. శుక్రవారం ఉదయం మరొకమారు ఆమెను వేధించే కొట్టడమే కాకుండా నేను ఇంటికి తిరిగి వచ్చే సమయానికి నీవు ఇంట్లో ఉ ఒడకూడదని లేదా చనిపోవాలని లేదంటే మా అమ్మ నేను కలిసి నిన్ను తగలబెడతామని భర్త బీమారాయుడు గద్వాలకు వెళ్లడం జరిగింది.తీవ్ర మనస్థాపానికి గురైన అనిత భర్త,అత్త పెట్టే బాధలు భరించలేక శుక్రవారం మధ్యాహ్నం సమయములో భర్త వచ్చేసరికి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నదని స్థానికుల సహకారంతో చికిత్స నిమిత్తం కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యరాత్రి అనిత చనిపోవడం జరిగిందని మృతి చెందిన అనితకు ఒక బాబు ఉన్నాడని సీఐ తెలిపారు.భర్త,అత్త వేధింపుల వల్లనే అనిత చనిపోయిందని అనిత మృతికి కారణమైన భర్త ,అత్తలపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

## రైతులు సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)

రైతులు ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రి-యూనియన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి






ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని విజయోత్సవాల్లో భాగంగా 44 మంది రైతులకు స్ప్రింక్లర్ యూనిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఏడాది మిగిలిన రైతులకు స్ప్రింక్లర్లను అందిస్తామని,గత నెలలో పాలమూరు లో జరిగిన మహాసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఎన్ని కోట్లు అయినా మంజూరు చేస్తానని చెప్పడం జరిగిందని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రధాన్యత నిస్తుందని,హార్టికల్స్ వారు గ్రామాలలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు మరియు మైక్రో ఇరిగేషన్ పై ఇస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో తిమ్మాజిపేట మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ నాయకులను సన్మానించిన డాక్టర్ జిల్లెల.ఆదిత్య రెడ్డిబి

వనపర్తి , డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి): యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు విజయం సాధించారు.వనపర్తి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆవుల చంద్రశేఖర్, శ్రీరంగాపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్,గోపాల్ పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శశికాంత్,రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్,ఖిల్లా గణపురం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష యాదవ్, వనపర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు మతిన్,వనపర్తి జిల్లా యూత్



కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రణధీర్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నందిమల్ల కిరణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ పురుషోత్తం యాదవ్ లు నియమించబడ్డారు. యూత్ కాంగ్రెస్ నాయకులను వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారు.అనంతరం జిల్లెల ఆదిత్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిఎంహెచ్ఓని కలిసి వినతిపత్రం అందజేసిన డాక్టర్ ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామవాసి డాక్టర్ ప్రేమ్ కుమార్ గద్వాల్ డి.ఎం. హెచ్.ఓ.కి



వినతి పత్రం అందజేసిన అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,,ప్రజలకు డాక్టర్ల కు మధ్య అవగాహన పెంచాలి కొన్ని రోజులుగా గద్వాల్ ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్న పరిమాణాలు ప్రజలు భయాందోళకు గురి అవుతున్నారని పేషంట్ లకు డాక్టర్ల కు మధ్య అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు సీరియస్ ఉన్న పేషంట్ లను పెద్ద ఆసుపత్రి కి రెఫర్ చెయ్యాలనీ.ప్రజల ప్రాణాలతో చెలగటం చేయరాదని.అనవసరమైన రిస్క్ తీసుకోకుండా. వారికి సరియైన వైద్యం చెయ్యాలనీ.సీరియస్ ఉన్న పేషంట్ ల విషయం లో గవర్నమెంటు హాస్పిటల్ కి రిఫర్ చెయ్యాలనీ గత కొద్ది రోజులుగా గద్వాల్ ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్న పరిమాణాలు చాల ఇబ్బంది కరంగా,ఉన్నాయని. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడ్తున్నాయాని ఇటువంటి పరిమాణాలు మళ్లీ మళ్లీ జరగకుండా డాక్టర్ ల కు.ప్రజలకు మధ్య సరియైన అవగాహన ఉండడం ఏంతో అవసరమని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

# ఆరు గ్యారంటీల అమలుతో ప్రజల మన్ననలు

### రైతులకు రుణమాఫీ,సన్న రకం వరికి బోనస్ చరిత్రలోనే తొలిసారి

### ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి .. హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 07(ప్రజా జ్యోతి): ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు సహా



అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు అందుకుంటోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-2024 సందర్భంగా.. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి కళాకారులచే "ప్రజా ప్రభుత్వం పిలిచింది" పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు.రాష్ట్ర సాంస్కృతిక సారధి నుంచి వచ్చిన ప్రముఖ కళాకారుడు అంతడుపుల నాగరాజు బృందం ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలపై ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ



ఆకట్టుకున్నాయి.తెలంగాణ పోరాట యోధులు, పోతరాజులు, బతుకమ్మ వంటి వాటిపై నృత్య ప్రదర్శనలు, ప్రజా ప్రభుత్వం పిలిచింది, ప్రజా పాలన వచ్చింది అనే అంశాలపై నాటికలను సుమారు 80 మంది కళాకారులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలపై కళాకారులు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయన్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి సహా ఆరోగ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు.రైతులకు రుణమాఫీ, చరిత్రలోనే తొలిసారిగా సన్న రకం వరి ధాన్యానికి 500



రూపాయల బోనస్ వంటి నిర్ణయాలతో ప్రజల మన్ననలు చురగుంటుందని చెప్పారు.త్వరలోనే ప్రభుత్వం వృద్ధులు వికలాంగులకు పెన్షన్ సాయం కూడా పెంచబోతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 53,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.మహిళా శక్తి కార్యక్రమం క్రింద మైక్రో ఎంటర్ ప్రైసెస్, పాడి పరిశ్రమ, క్యాంటీన్ల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అంతడుపుల నాగరాజు నేతృత్వంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన కళాకారుల బృందాన్ని కలెక్టర్. ఆదర్శ సురభి అభినందించారు. అంతడుపుల నాగరాజును కలెక్టర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, పురపాలక ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా వివిధ శాఖల అధికారులు, కళాకారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం

### ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు

### త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు రూ.2500లు, కొత్త రేషన్ కార్డులు అమలు

### మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్. ఆదర్శ సురభి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

వనపర్తి, డిసెంబర్07(ప్రజాజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా చర్చించుకొని ప్రభుత్వం మహిళా సాధికారతకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి నాచహల్లి



గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.గ్రామంలో మహిళా సమాఖ్య భవనం కొత్త నిర్మించి వదిలేసి సంవత్సరాలు గడిచిపోయిన స్థానిక శాసన సభ్యులు రూ. 5 లక్షలు మంజూరు చేసి పూర్తి చేయడంతో శనివారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘం భవనాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అందరూ చర్చించుకొని వ్యాపారం చేసే విధంగా ముందుకు వస్తె ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు.క్లస్టర్ కోడినేటర్లు ప్రభుత్వ పథకాల పై మహిళలకు అవగాహన కల్పించి మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడాలని సూచించారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా 22 వేల కోట్లతో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సన్న రకం వరి ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు 2500 రూపాయలు, కొత్త రేషన్ కార్డులు మంజూరు వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను అన్నానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, మాజీ ఎంపిపి కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఎమ్మెల్యే కు స్వల్ప అస్వస్థత

### -ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు

### ప్రమాదం ఏమిలేదు విశ్రాంతి తీసుకోవాలన్న డాక్టర్లు

జడ్చర్ల డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు వెంటనే జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు ఎమ్మెల్యేని పరీక్షలించిన వైద్యులు పెద్ద ప్రమాదం ఏమీ లేదని విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు సమాచారం శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శనివారం జడ్చర్ల మండలం గంగాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు మొదటగా చెన్నకేశవస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం అనంతరం వాళ్ళ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్నారు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ పరిష్కరణ లో పాల్గొన్న సమయంలో ఎమ్మెల్యేకు ఎడమచేతు గుంజడంతో పాటు ఛాతిలో అసౌకర్యంగా ఉందని అన్నారు పెదనాన్న తరం మరో అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించడానికి ముందుకు వెళ్తుండగా మరింత నిరసనగా అస్వస్థత ఉండడంతో హుటాహుటిన పక్కనే ఉన్న మరో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారులో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ ఎమ్మెల్యేకు ఈసీజీ తీసిన వైద్యులు ఎమ్మెల్యేకు బీపీ పెరిగిందని గ్యాస్ ట్రబుల్ ప్రాబ్లం మూలంగా చేతు గుంజడం చాతిలో అసౌకర్యంగా ఉ ందని ప్రస్తుతం ఎమ్మెల్యేకి పెద్ద ప్రమాదం ఏమీ లేదని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు దీంతో అక్కడి నుండి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన స్వగ్రామమైన రాజపురం మండలం రంగారెడ్డిగూడ గ్రామపని తన



ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ బయటికి పొక్కడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక్కింత ఆందోళనకు గురయ్యారు ఎమ్మెల్యే అస్వస్థత కు గురయ్యారని అనే అంశం జడ్చర్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణులు అందోళన చెందారు.

# చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహకారం

### వెల్టూరు చేనేత సంఘానికి 240 లక్షల వర్కింగ్ క్యాపిటల్ గా ప్రతిపాదనలు:ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

### చేనేతలు నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలి:కలెక్టర్. ఆదర్శ సురభి



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి): జిల్లాలోని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక





శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐ.డి.ఒసి సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వెల్టూరు,అమరచింత లో చేనేత కార్మికులు పనిచేస్తున్నారని,వారి నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణా అవుతాయని తెలియజేశారు.వెల్టూరు చేనేత సంఘానికి 240 లక్షల వర్కింగ్ క్యాపిటల్ గా ప్రతిపాదనలు పంపడం అయిందన్నారు.చేనేత కార్మికులకు ఎప్పటి నుంచో బకాయిలు ఉన్న త్రిఫ్ట్ ఫండ్ ను సైతం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.జిల్లా కలక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని, నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని, వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు.అనంతరం ప్రముఖ చేనేత కార్మికులను శాలువా,ప్రశంసా పత్రాలతో సన్మానం చేశారు.చేనేత రంగం పై పాఠశాలల్లో పెట్టిన వ్యాస రచన పోటీల్లో మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం వస్త్ర ప్రదర్శనను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య,మున్సిపల్ చైర్మన్.మహేష్, కౌన్సిలర్ నక్క రాములు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కల్వకుర్తి, డిసెంబర్ 7( ప్రజా జ్యోతి):

పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జున కళాశాలలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆఖరి సంవత్సరం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి జిల్లా






కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు .ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీవి ఎస్సీ%డ% ఏ హెచ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలుతెలియజేశారు . కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో పాల్గొనుట ద్వారా ఎంతో అనుభవాన్ని పొందారని,. పశు సంపదకు పుట్టిన ఇల్లు అయినటు వంటి నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమని అన్నారు . విద్యార్థులు పశు సంపదల పరిరక్షణకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు రావాలని తెలియజేశారు.పాడి పరిశ్రమ రైతులకు లాభసాటిగా ఉండే విధంగా కావలసిన చర్యలనుసూచించవలసిందిగాపశువైద్యవిశ్వవిద్యాలయం అధ్యాపక బృందాన్ని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పశువులలో గోమారుల సమస్యకు పటిష్టమైన చర్యలుద్వారానియంత్రించడం జరుగుతుందని తెలియజేశారు. పశువులకు ఖనిజలవణ మిశ్రమాల వినియోగం కొరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు, పునరుత్పత్తి సమస్యల పరిష్కారానికి పునరుత్పత్తి చికిత్స శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు నాగర్ కర్నూలు జిల్లాలో మొత్తం 28 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి మొత్తం 8000 పశువులకు చికిత్సలు అందించటం జరిగిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ డి ఎస్ ఏ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో రైతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు ఈ శిబిరాలు విద్యార్థులకు ఇటు రైతులకు ఎంతగానో తోడ్పడ్డాయనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్ విజయ డైరీ డిడి ధనరాజ్ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ వెంకటరమణ డాక్టర్ కెసిఎస్ రెడ్డి డాక్టర్ లక్ష్మి డాక్టర్ విజయ్ డాక్టర్ గోపాల్ పశు సంవర్ధకశాఖ డాక్టర్లు పీబీఎస్సీ పూర్తి చేసుకున్న మొత్తం 70 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కల్వకుర్తి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి) :

పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య వారికి అందిస్తున్న మెనుపై ఆరా తీశారు. వసతి గృహంలోని వంటశాలను కూరగాయలు, వంట



సరుకులను ,బియ్యాన్ని, క్షుణ్ణంగా పరిశీలించారు. తాజాగా ఉన్న కూరగాయలను వంటకు ఉపయోగించాలని, కుళ్ళిపోయిన కూరగాయలను, ఇతర పదార్థాలను చెత్తబుట్టలో వేయాలని, వంటశాల, డైనింగ్ హాలు వసతిగృహ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి ఆహారం అందిస్తున్నారు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు డ్రైనేజీ సమస్య ఉందని కలెక్టర్ కు సూచించగా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ కి సూచించారు.విద్యార్థులు బాగా చదివి లక్ష్యాలను చేరుకోవాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని,సూచించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి తహాశీల్దార్ ఇబ్రహీం,గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం

* పలికిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



సంగెం,(ప్రజాజ్యోతి): టెక్స్టైల్ పార్కులో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చినటువంటి ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని శనివారం రోజున పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలిసి శాలువతో మంత్రిని,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా గెలిచినటువంటి సభ్యులను ఒక్కొక్కరిని మంత్రి శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరిచయం చేయడం చేశారు.అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మాదాసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో టెక్స్టైల్ ప్రాంగణం వరకు జై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నాయకత్వం,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వం అంటూ యువత నినాదలు చేసుకుంటూ సభ ప్రాంగణం వరకు తీసుకెళ్లడం జరిగింది.ఈ ర్యాలీలో నియోజకవర్గ వైస్ ప్రసిడెంట్ అచ్చ వర్ష,జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్,రాజేష్ ఆత్మకూర్ మండలం అధ్యక్షులు తనుగుల సందీప్,కొమ్ము పవన్,పరకాల అధ్యక్షులు దొమ్మటి కృష్ణకాంత్,గీసుగొండ వై.ప్రసిడెంట్ లు మండల నరేష్,కిరణ్,మంగ రాజు,శీలం నరేష్,మడిపెల్లి రాజు, బండారి శివ,సన్నీ నియోజకవర్గానికి చెందిన మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయపర్తి మండలం టిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ గోపాల్ రావు జన్మదిన వేడుకలు.



రాయపర్తి, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి. రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మేనల్లుడు, రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు జన్మదినం సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ యూత్ నాయకులు ముద్రబోయిన సుధాకర్, జగన్, కొమ్ము రాజు, అశ్రఫ్ పాషా, చందు సతీష్, చందు రామ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, చిల్వేర్ సాయి గౌడ్, నెరెళ్ల మహేష్, ఐత జంపి, గారె నరేష్, పీరని రవీందర్, క్రాంతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పాకాల కుమారస్వామి



బచ్చన్నపేట డిసెంబర్ 07(ప్రజాజ్యోతి): మహాజన సోషలిస్ట్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా బచ్చన్నపేట మండలంలోని అలింపూర్ గ్రామానికి చెందినపాకాల కుమారస్వామిని నియమిస్తూ మహాజన సోషలిస్టు జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్,పాకాల కుమారస్వామికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాకాల కుమారస్వామి మాట్లాడుతూ.నాపై నమ్మకంతో నాకు అప్పచెప్పినటువంటి పదవికి న్యాయం చేస్తానని మందకృష్ణ మాదిగ తీసుకున్నటువంటి ఏ నిర్ణయం పైన కట్టుబడి పని చేస్తానని మహాజన సోషలిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని కృష్ణ మాదిగ నాయకత్వంలో నాకు ఇచ్చిన బాధ్య తలను కృష్ణ మాదిగ ఇచ్చిన ఏ పిలుపు నాయనా తూచా తప్పకుండా నా బాధ్యతను జాతి కోసం నెరవేరుస్తానని జాతి ఆశయం కోసం అ భ్యున్నతి కోసం ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ నాయకులు



రాయపర్తి ,డిసెంబర్ 7, ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్ మనుమని మొదటి పుట్టినరోజు వేడుకలు హన్మకొండ ఫంక్షన్ హాల్లో జరుపగా ఈ వేడుకలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు రామారావు , పోగులకొండ వేణు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం

-నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా
-ఎమ్మెల్యే కడియం శ్రీహరి





స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, చిల్పూర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి ) రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. శనివారం చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, 12 లక్ష రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణం, 20 లక్షల రూపాయలతో అంతర్గత సి.సి రోడ్లు నిర్మాణ పనులకు కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. అంతే కాకుండా 55వేల మంది నిరుద్యోగులకు ఏడాది కాలంలోనే ఉద్యోగ నియమాక పత్రాలను అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. లింగంపల్లి గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏడాది లోపు గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభం చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. వచ్చే వర్షాకాలం లోగా పంట సాగుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి గోదావరి జలాలను అందిస్తానన్నారు. వచ్చేజూలై మాసానికల్లా లింగంపల్లి చెరువులను నింపే బాధ్యత తనదని పేర్కొన్నారు. వేలేరు నుండి కొమ్మగుట్ట మీదగా లింగంపల్లి శ్రీపతిపల్లి గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు త్వరలోనే మంజూరు వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలు, నిరుపేదలు ఎక్కువగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 2,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అన్నారు. త్వరలో మొత్తం 6,500 ఇండ్లను నియోజకవర్గంలోని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు. లింగంపల్లి గ్రామంలో త్వరలోనే మహిళ కమిటీ హాల్, యాదవ్ కమిటీ హాల్ తోపాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో లింగపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పశువైద్య శిబిరం, మేలుజాతి దూడల ప్రదర్శన



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 07 ( ప్రజాజ్యోతి ) :- స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన మరియు పాల ఉత్పత్తి పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ .వై రాధా కిషన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలి అని, మేలు జాతి పశు సంతతి ద్వారా అధిక పాల దిగుబడి పొందుతూ ఆర్థికంగా లబ్ధి పొందాలని యువ రైతులకు సలహాలు ఇచ్చారు. ముగ్గురు ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వి. రఘు బాబు మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ శిబిరానికి స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ .బి .మౌనిక, పీవీసీ ఇప్పగూడెం డి ఆర్ ఎం . అనేష్ పీవీసీ మల్కాపూర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనైనది. ఈ శిబిరంలో 56 పశువులు రాగా 14 ఎదుకు రాని 48 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం అందించారు. 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 8 కృత్రిమ గర్భధారణలు చేయడం జరిగిందన్నారు. శిబిరంలో ఏరియా గోపాల మిత్ర సూపర్వైజర్ వై . రాజేశ్వర్ రావు, గోపాల్, మిత్రలు జె. రాజేష్, ఎండీ. అయాస్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.



రాయపర్తి ,డిసెంబర్ 7, ప్రజ్ఞా జ్యోతి: స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారంనిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి,మండల పార్టీ అధ్యక్షు లు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండలం,ఊకల్ గ్రామంలో పర్యటించి,ఎస్. డి.ఎఫ్ గ్రాంట్ నిధులతో మంజూరైనా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొనీ ప్రారంభించిన తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజి పడకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించీ, సకాలంలో పూర్తి చేయాలి అని,ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదడానికి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి,మండల ముఖ్య నాయకులు:- మాచర్ల ప్రభాకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి, రేటంలా గోవర్ధన్ రెడ్డి,వల్లపు కుమార్,మాందాటి సుదర్శన్ రేడ్డి,ముద్రబోయిన వెంకన్న,మందపురి మహేందర్, లేతకుల యాదవ రేడ్డి,దేదావత్ రాము, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూవున్నాము



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

రాయపర్తి, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి. విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశం. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా అమలు చేస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే 21 వేల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను కార్యకర్తలు సైనికుల్ల పనిచేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పాలకుర్తి నియోజకవర్గం 3,500 ఇండ్లు మంజూరయ్యాయని నాయకులతో కలిసి అరకులేని వారికి ఇండ్లు మంజూరి అయ్యేలా చూడాలని అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకున్న ప్రజలకు గృహజ్యోతి పథకాన్ని ఉచితంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల వారీగా విద్యుత్ సమస్యలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ జిల్లా నాయకులు యాదగిరి , అధికారులు ఏడిఈ నటరాజ్, ఏఈ తరుణ్ , సబ్ ఇంజనీర్ విక్రం వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోళ్లలో దోపిడిని అరికట్టాలి

* వాస్తవ సాగు దారుల పత్తిని భేశరత్తుగా కొనాలి
* సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పర్యవేక్షణ లోపాన్ని సరిచేయాలి
* గ్రామాల్లో పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులను శిక్షించాలి
* ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట/ప్రజాజ్యోతి: రైతుల పత్తి కొనుగోళ్లలో అవకతవకలను అరికట్టి దోపిడిని నివారించి వాస్తవ సాగుదారుల పత్తిని సిసిఐ బేశరతుగా కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య ( ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఈరోజు వరంగల్ మార్కెటింగ్ ఉన్నతాధికారులైన జేడీఎం, డీడియం, డిఎంఓ, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిలను కలిసి సిసిఐ పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై రైతులకు జరుగుతున్న ఇబ్బందులు నష్టాలను వివరించి మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ప్రకృతి వైపరీత్యాలను దాటుకొని అరకొరగా పత్తిని పండిస్తే మద్దతు ధర కల్పించి ఆదుకోవాల్సిన సిసిఐ మార్కెటింగ్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరైన కాదన్నారు. వాస్తవ సాగుదారులైన పత్తి రైతుల పంటను కుంటి సాకులతో కొనుగోలు చేయకుండా నిరాకరిస్తూ మధ్య దళారులు గ్రామాల్లో రైతులకు మాయ మాటలు చెప్పి అతి తక్కువ ధరకు తీసుకువచ్చిన పత్తిని మాత్రం తప్పుడు పద్ధతులలో కొనుగోలు చేస్తున్నారని ఇదంతా దళారులు వ్యాపారులు సిసిఐ అధికారుల కుమ్మక్కై చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుందని ఆరోపించారు. పత్తి రైతును అష్టదిగ్బంధనం చేసి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లో బస్తాలలో తెచ్చిన పత్తిని అలాగే కుంటి సాకులతో సీసీఐ నిరాకరించే పత్తిని ప్రైవేటు వ్యాపారులు అతి తక్కువ ధర కొనుగోలు చేసి అదేపత్తిని సిసిఐకి అమ్ముతున్నారని ఇదంతా తెలిసిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పత్తి కొనుగోలు చేసే పత్తి మిల్లులలో పత్తి సెలక్షన్లో తూకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తక్షణమే అధికార యంత్రాంగం సిసిఐ కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ పెంచి రైతులకు జరుగుతున్న మోసాలను అరికట్టి దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు మధ్య దళారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు జరిగే నష్టాన్ని నివారించాలని కోరారు. అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల పక్షాన పత్తి కొనుగోలులో జరుగుతున్న దోపిడిని పట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట డిసెంబర్ 07(ప్రజాజ్యోతి): మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో ఆర్వీఎం ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారుఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.గ్రామంలో పేద కుటుంబాలను తన వంతుగా ఆదుకుంటానని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి సాయం చేసినందుకు కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్గా సిద్దిరాములు, చెవిటి శ్రీకాంత్, కుందారపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## గోపా బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా బొమ్మెన సందీప్ గౌడ్



బచ్చన్నపేట డిసెంబర్ 07(ప్రజాజ్యోతి): గౌడ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా బచ్చన్నపేట గ్రామానికి చెందిన బొమ్మెన సందీప్ గౌడ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా నల్లగోని బాలకిషన్ గౌడ్,గౌరవ సలహాదారుడుగా మూసిని వీరగౌడ్,ప్రధాన కార్యదర్శి కొయ్యడ లింగం గౌడ్, ఉపాధ్యక్షులుగా వణమైన వెంకటేష్ గౌడ్,కల్వకుంట్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బూరుగు భాస్కర్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కక్కెర్ల గణేష్ గౌడ్,కార్యదర్శులు కక్కెర్ల సంజీవులు గౌడ్, బొమ్మెన మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గోపా మండల అధ్యక్షుడు బొమ్మెన సందీప్ గౌడ్ మాట్లాడారు.తన ఎన్నికకు సహకరించిన గౌడ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి

*ఎంఈఓ వెంకటేశ్వరరావు

వాజేడు, ప్రజాజ్యోతి: ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ క్రీడా పోటీలను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావుతో కలిసి శనివారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో వాజేడునాగారం గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కస్తూరిబాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనగా వారికి కబడ్డీ, కోకో, వాలీబాల్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు శారీరక దృఢత్వానికి ఆటలు చాలా దోహదపడతాయని, విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం వల్ల చెడు మార్గాలకు దూరమవుతారని, తద్వారా బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, ఆటల వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని, వి ద్యార్థులు జట్టుగా ఆడే ఆటల వలన సమాజంలో ఇతర వ్యక్తులతో ఏవిధంగా మెలగాలో తెలుస్తుందని, విజయాలు సాధించాలంటే సమిష్టి కృషి ఎంత అవసరం ఉంటుందో ఆటల ద్వారా అర్థమవుతుందని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ ఆటలలో గెలుపు,ఓటములు సహజమని, విద్యార్థులు ఎటువంటి బేషజాలకుపోకుండా క్రీడస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పొరిక స్వరూప్ సింగ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరుణ, పద్మ, దేవేంద్ర, మల్లయ్య, కుమార్ బాబు, ప్రభాకర్, ఆనంద్, రాజేష్, శ్రీరంగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి):
సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన పేరుతో విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ దగా పాలన చేస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గుడిపాటి వీరయ్య, దాసు, ఉప్పుల నాగమల్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## -ఎస్. ఎఫ్.ఐ. రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్

అడ్డగూడూర్ డిసెంబర్ 7( ప్రజా జ్యోతి)
అడ్డగుడూర్ మండల కేంద్రంలో శనివారం నాడు భారత విద్యార్థి ఫెడరేషన్ స్థానిక



ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం కల్తీ జరగడం అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది అయిన ప్రభుత్వనీకి మాత్రం చలనం లేకుండా పోయింది అని అన్నారుగత 4 నెలలుగా మధ్యాహ్నం భోజనం వండే కార్మికులకు బిల్లులు ఇప్పటివరకు చెల్లింక పోవడంతో ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడి కార్మికులు కూడా మాకు బిల్లులు రాక పోతే మేము కూడా ఎలా వండాలి అన్ని ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు కానీ ప్రభుత్వనికి మాత్రం చలనం లేకుండా పోయింది అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెడింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తరపున రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాము. అని అన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్

హుజూర్ నగర్ డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)
ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు .శనివారం మండల



కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో పిన్నపరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇస్తానని చెప్పడం జరిగిందని తక్షణమే ఇండ్లు సర్వే చేయించి ఇల్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంగెళ్ల వెంకట చంద్ర,నూకల లక్ష్మీ నరసమ్మ, షేక్ ఖాసిం, మాదూరి నరసింహ చారి, సిద్దిల వెంకటయ్య,చందాలబిక్షం, నెట్టె వెంకటేశ్వర్లు,బండి గోపి, ఆవులసైదులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారం చేయాలి

## -నూతన బేకరీ ని ప్రారంభించినకోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

హుజూర్ నగర్ డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి): తినుబండారలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యాజమాన్యం వ్యాపారం చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫేమస్ బేకరీ,పార్టీ హాల్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత అన్ని రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, హుజూర్నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టెముక్కుల రాములు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పిల్లి శివ, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుబాటి బాబురావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర, బుల్లెద్దు అరుణ్ కుమార్, మాడుగుల దశరదు, కోల్లపూడి ప్రవీణ్, కామల్ల రాజా, ఉదారి రంజిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# మరో మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ మృతి

## సంస్థాన్ నారాయణపురం మండలంలో వరుసగా ఇద్దరు మాజీ ఎంపీపీలు మృతి

### కాంగ్రెస్ కురువృద్ధునికి నేతలు, ప్రజలు సంతాపం

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో మరో మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ గుప్తా వృద్ధాప్యంతో శనివారం మృతి చెందారు. గురువారం రోజు సర్వేలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాటం రాములు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం వావిళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కురువృద్ధుడు, మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ (83) వృద్ధాప్యంతో మృతి చెందారు. 2001 నుంచి 2006 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీపీ గా పని చేశారు. మండల పరిషత్ లు ఏర్పడిన తర్వాత మంచికంటి జనార్ధన్ మూడవ ఎంపీపీగా పనిచేశారు. ఈయన గతంలో వావిళ్ళపల్లి గ్రామానికి సర్పంచ్ గా పనిచేశారు. గ్రామ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా, జిల్లా నాయకునిగా అనేక సంవత్సరాలు ఈ ప్రాంతానికి పెద్దదిక్కుగా పనిచేశారు. వావిళ్ళపల్లి గ్రామ అవసరాల కోసం తన సొంత భూమి ఏడు ఎకరాలను ఉచితంగా దానం చేశారు. ఈ మండలంలో ఉన్న 30 గిరిజన తండాలలోని గిరిజనులకు, పేదలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి కంటి జనార్ధన్ గుప్తా పెద్ద దిక్కుగా నిలిచి నడిపించారు. అటు వ్యాపారంలో ఇటు రాజకీయాలలో రాణిస్తూ ప్రజలలో, కాంగ్రెస్ పార్టీలో ఎంతో గుర్తింపును పొందారు. ఆయనను చూసి ఎంతోమంది



కాంగ్రెస్ నాయకులుగా ఎదిగారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షునీ హోదాలో మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్గొన్న సందర్భంగా మంచి కంటి జనార్ధన్ గుప్తాతో కలిసి గిరిజన తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంచికంటి జనార్ధన్ కు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు అమెరికాలో వైద్యునిగా పనిచేస్తున్నారు.

**కాంగ్రెస్ నాయకుల సంతాపం**

మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వంగూరు



సత్తయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏర్పుల సుదర్శన్, మాజీ సర్పంచ్ జర్పుల కవిత జగన్, నాయకులు రాచకొండ రమేష్, ఉప్పల కృష్ణ, బొమ్మరబోయిన రవి, జక్క నాగభూషణం, అందే యాదయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెగావత్ రెడ్యానాయక్, కార్యదర్శిలు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ , గునిగంటి రాజు, సాయిబాబా, బొడ్డుపల్లి వెంకటేశం, బలరాం, రాజయ్య, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న నల్లగొండలో సిపిఐ పార్టీ వందేళ్ళ పండుగ బహిరంగ సభ

## హాజరుకానున్న సిపిఐ అగ్రనేతలు డి రాజా, సురవరం సుధాకర్ రెడ్డి లు

## దేశ, రాష్ట్ర స్వాతంత్ర పోరాటంలో ముందున్న సిపిఐ

## నాటి పోరాటంలో వేలాది మంది సిపిఐ కార్యకర్తలు అమరులయ్యారు

## బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభించడం పట్ల హర్షం

## ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతలను పూర్తి చేయాలి

## విలేకరులతో సిపిఐ మాజీ ఎమ్మెల్యే, జాతీయ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి) : సిపిఐ పార్టీ వందేళ్ల పండుగను ఈ నెల 26న నల్లగొండలో భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అన్నారు. వందేళ్ళ పండుగ సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు స్పష్టం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 26న సిపిఐ పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. నాడు దేశ స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ సాయిధ పోరాటంలో ను కాంగ్రెస్ తర్వాత సిపిఐ పార్టీ నే పోరాడిందని గుర్తు చేశారు. ఈ పోరాటాలలో నాలుగు వేలమంది సిపిఐ కార్యకర్తలు అమరులైనారని గుర్తు చేశారు. ఈ పోరాటాలలో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉన్నదని తెలిపారు. స్వాతంత్ర పోరాటంతో, సాయుధ తెలంగాణ పోరాటంలో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు, విలువలు తెలియని వ్యక్తులు నేడు ఫోజులు కొడుతున్నారని విమర్శించారు.

**గత ప్రభుత్వం పట్టించుకోలేదు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో నల్లగొండ జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని పల్లా వెంకట్రెడ్డి విమర్శించారు. అందులో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, యాదాద్రి పవర్ ప్లాంట్ లు కూడా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే ఈ రెండింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు ప్రారంభించడం పట్ల పల్లా వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఇప్పటికే ప్రకటించినందున డి పి ఆర్ తయారు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు సొరంగ మార్గాన్ని రెండు వైపులా నుంచి ఒకేసారి తవ్వకాలు జరిపి పూర్తి చేస్తామని చెప్పడం, నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తి



అయితే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలోని బీడు భూములు సాగుభూములుగా మారుతాయనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా తాగు సాగునీరు లేక ఫ్లోరైడ్ ప్రాంతంగా మారిన ఈ ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నల్లగొండ, నకిరేకల్, తుంగతుర్తి తో పాటు మునుగోడు నియోజకవర్గం లోనూ వేలాది ఎకరాల భూములకు సాగునీరు వస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనిగొని గాలయ్య, అంజయ్య చారి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో..ఊరంతా కరెంట్ షాక్..

## భయాందోళనలో జంకుతండ ప్రజలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ మండలం జంకుతండాలో కొద్ది రోజులుగా ఏ ఇంట్లో వస్తువులు ముట్టుకున్నా కరెంట్ షాక్ వస్తుందని తండ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కరెంటు పోయి తిరిగి వచ్చే సమయంలో ఇంట్లో ఇనుప వస్తువులు ఏవి ముట్టుకున్న షాక్ అందుకు కారణాలు తెలియటం లేదని ప్రజలు అంటున్నారు.విషయం విద్యుత్ అధికారులకు సమాచారం అందజేసిన పట్టించుకోకపోవడంతో తండ ప్రజలు కరెంట్ ఎర్త్ ప్రదేశంలో నీళ్ళు పోసి షాక్ రాకుండా తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టారు.విద్యుత్ అధికారులకు పట్టించుకోక పోవడంతో తండ ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది.సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తండ వాసులు కోరుతున్నారు.

# వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితా లో చేర్చాలి అంటూ ఎమ్మెల్యేకు వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆలకుంట్ల ఉపేందర్ ఆధ్వర్యంలో నాయకులు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల





లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెరలు గత 44 సంవత్సరాలుగా ఎస్టీ డిమాండ్ కోసం పోరాడుతున్నామన్నారు .
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సైతం వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తానని పొందుపరిచారు. కానీ గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గ అధ్యక్షుడు కొడదల నాగరాజు , మిర్యాలగూడ మండల అధ్యక్షుడు కుంచం బక్కయ్య, వేములపల్లి,దామరచర్ల మండలం అధ్యక్షులు బొంత పుల్లయ్య,ఓర్సు బిక్షమయ్య, వేముల కోటయ్య, లక్ష్మణ్ , ఒంటి పులి చెన్నారావు, దేరంగుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐ వితరణ

## బకల్వాడి స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ):
ఏ దేశమేగినా..మన మూలాలను మర్చిపోకుదన్న సదుద్దేశ్యం తో ... తమ అభ్యున్నతికి బీజం వేస్తూ... ఓనమాలు నేర్పిన ' బడి '



బాగుండాలంటూ... పాఠశాల అభివృద్ధి లో భాగంగా 4లక్షల రూపాయల ఖర్చుతో కంప్యూటర్ ల్యాబ్ నే ఏర్పాటు చేశాడు మిర్యాలగూడకు చెందిన ఎన్ఆర్ఐ వనమాల దుర్గాప్రసాద్.పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ లోని బకల్వాడి పాఠశాలలో చదువుకున్న వనమాల దుర్గాప్రసాద్ ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి గా వున్నాడు. తాను చదువుకున్న పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ అందాలనే సంకల్పం తో నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి ఆరు కంప్యూటర్లను తన మిత్రులు వికాస్, లక్ష్మి సైదిరెడ్డి సురేందర్ రమేష్ సాంబయ్య శ్రీను మమత ల ద్వారా శనివారం పాఠశాలకు అందజేశారు. చీమల కొండ సురేష్ స్మారక కంప్యూటర్ ల్యాబ్ పేరిట పాఠశాలలో ఏర్పాటు చేశారు. ల్యాబ్ ను మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రంగా రంజిత్ సతీమణి మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బకలవాడి పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికీ కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందే పరిస్థితి లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఇదే పాఠశాల పూర్వ



విద్యార్థి అయిన ఎన్ ఆర్ ఐ వనమాల దుర్గాప్రసాద్, మిత్రబృందం స్పందించి కంప్యూటర్లను ఏర్పాటు చేయటం అభినందనీయ మన్నారు. రంగా రంజిత్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సౌకర్యాలనువినియోగించుకొని, విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు భవిష్యత్తులో కృషి చేస్తామని దుర్గాప్రసాద్ మిత్ర బృందం ప్రకటించారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించడానికి ఇన్స్ట్రక్టర్ గా ముందుకు వచ్చిన పాఠశాలకు చెందిన హిందీ సహోపాధ్యాయుడు అజ్మత్ ఖాన్ ను పలువురు అభినందించారు. కంప్యూటర్ దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు శ్రీనివాస్ రెడ్డి,,పద్మావతి, రాంబాయి, మక్ల, దాశివ,నెహ్రూ శ్రీను సునీత,దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, పిడి సైదులు,యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం

## తనిఖీ చేసిన డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్

నడిగూడెం, డిసెంబర్ 7 ,ప్రజా జ్యోతి:
డిసెంబర్ 2 నుంచి 15 వరకు కొనసాగుతున్న కుష్టు వ్యాధికిలస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ పారామెడికల్ అమర్ నడిగూడెం మండల కేంద్రంలో పరిశీలించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు ఉన్నవారు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య సిబ్బంది వద్ద నమోదు చేయించుకోవాలని అన్ని మచ్చలు లెప్రసీ వ్యాధి కాదని ఆయన తెలిపారు. 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో ఆశా నిర్వహించే ఇంటింటి సర్వేని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ సర్వేను వినియోగించుకొని కుష్టు వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ కుష్టు వ్యాధిని ఆలస్యంగా గుర్తించిన, గుర్తించిన తర్వాత చికిత్స వెంటనే ప్రారంభించకపోయినా నరాల మీద తీవ్ర ప్రభావం ఉంటుందని, తద్వారా అంగవైకల్యం వస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్,నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి,సుజాత, రాధ, ఆశాలు లక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు



# మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి - ఐద్వా సెమినార్ లో వక్తలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): రోజు రోజుకి మహిళలపై పెరుగుతున్న హింసను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా నాయకులు కోరారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు వార్డులలో మహిళలతో సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిపాదూరి గోవర్ధన, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదె పద్మమ్మ లు మాట్లాడుతూ దేశంలో



రోజురోజుకీ విద్యార్థినులు, మహిళలు, వృద్ధులపై అత్యాచారాలు హింస ఎక్కువ అవుతుందన్నారు .చట్టాలను కట్టుదిట్టంగా అమలుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్ పథకాన్ని స్వాగతిస్తున్నామని కానీ మహిళలు ఇబ్బంది పడకుండా బస్సుల సంఖ్య పెంచాలన్నారు. మహిళా భరోసా 2500 కల్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో నేరెళ్ల సరిత, ఎన్ జానకమ్మ, కీర్తి, ఆకేశ్వరీ,అచ్చమ్మ, షేక్ అనీఫా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో యువత ముందుండాలి



**తాడ్వాయి డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** సీఎం కప్ క్రీడా పోటీల లో భాగంగా ఎర్ర పహాడ్ గ్రామపంచాయతీ ద్వారా నిర్వహించే క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా 7,8 తేదీలలో గ్రామపంచాయతీలో క్రీడా పోటీలు నిర్వహించి అనంతరం గెలుపొందిన వారు మండల పోటీలో,జిల్లా పోటీలోపాల్గొంటారని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడలలో మంచి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జలంధర్ రెడ్డి, బీడీసీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గైని రాజలింగం, కోచ్ పండరి గౌడ్ ,మేకల రాజు, పాఠశాల ఉపాధ్యా యులు, సీనియర్ క్రీడాకారులు యువత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# నాగన్న మెట్ల బావిని సందర్శించిన మంత్రి జూపల్లి

**కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని,పురాతన నాగన్న మెట్ల బావిని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మదనమోహన్ రావు, ఎంపీ సురేష్ శెట్కార్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ప్రాచీన కట్టడాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి జూపల్లి అన్నారు. ఈ మెట్ల బావి కళా నైపుణ్యం అబ్బురపరుస్తుందని, నాగన్న మెట్ల బావిని మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. లింగంపేటలోని పురాతన నాగన్న మెట్ల బావిని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మదనమోహన్ రావు, ఎంపీ సురేష్ శెట్కార్ సందర్శించారు.









## సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 07 : సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వైద్యాధికారి





* డాక్టర్ వచ్చినప్పుడు చూపించుకోవాలి
* రోగులతో సిబ్బంది దురుసు ప్రవర్తన
- ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి దుస్థితి

**తాడ్వాయి డిసెంబర్ 7ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజుకు చాలామంది రోగులు వస్తుంటారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్యాధికారి తో పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలి కానీ ఈ దావఖానా లో ఉండటం లేదని ప్రజలు తెలిపారు. దావాఖానకి వైద్యాధికారి ఎప్పుడు వస్తుందో ... ?ఎప్పుడు పోతుందో.. ? తెలియటం లేదని, ప్రజలు మండిపడుతున్నరు. ఈ దవాఖాన లో అంతా నా ఇష్టం అన్నట్టు..? వైద్యాధికారులు ప్రవర్తిస్తున్నారని మండిపడుతున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది సైతం సమాచారం ఇవ్వటం లేదని, పేదల వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న... క్షేత్రస్థాయిలో అవి ఇక్కడ కనిపించడం లేదని అత్యవసర పరిస్థితులు వైద్యం కోసం ఇక్కడికి వస్తే వైద్యాధికారి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. చికిత్స కొరకు వచ్చే రోగుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు.

... ఎర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధావకానకు అలా వచ్చి ఇలా వెళ్ళిపోతున్నారు. దవాఖాన లో వైద్య సేవలందక రోగులు వేను తిరిగి వెళ్తున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వైద్యాధికారి ఎప్పుడు వస్తుందని అడుగుతే.. రోగులపై దౌరుసుగా సమాధానం ఇస్తున్నారని రోగులు వాపోతున్నారు .రోగులు వైద్య సేవల కొరకు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఈ ఆసుపత్రిలో నెలకొందనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎంత ఎదురు చూసినా డాక్టర్ వద్ద చూపించుకునే అవకాశం రాని రోగులు, సిబ్బందిని అడిగిన సరైన సమాధానం ఇవ్వక పోగా డాక్టర్ వచ్చినప్పుడు చూపించుకోవాలని ఉచిత సలహాలు ఇస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని రోగులు వాపోయారు. టాబ్లెట్స్ కూడా ఎక్స్పైరిడేట్లు దగ్గరలో ఉన్నవి ఇస్తున్నారని అది కూడా సరిగా ఇవ్వడం లేదని, అయింట్మెంట్లు అడుగుతే ఒక్క ఆయింట్మెంట్లో పది మందికి ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రికి వెల్లె ఆర్థిక స్థోమత లేక, ప్రభుత్వ వైద్యశాలకు వస్తే ఇంత నిర్లక్ష్యం ఏమిటని పలువురు రోగులు నిలదీసి నా ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా వైద్యాధికారులు రోజు సమయపాలన పాటించాలని మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా పై ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని దావాఖానాలో సమయపాలన పాటించే విధంగా చూడాలని కోరుతున్నాను.

## నిజాం సాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం

* పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం
* టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్7 (ప్రజాజ్యోతి):** వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి పేదలకు వరం

* మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్.



**రెంజల్, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రానికి సంబంధించి 25మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో సాటాపూర్ రైతు వేదికలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఖ్యమంత్రి సహాయానిధి ద్వారా వచ్చిన పది లక్షల పదమూడు వెయ్యిల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జావిదోద్దీన్,ధనుంజయ్, సాయిరెడ్డి, రవి, రాములు, రాజు, ఉబెద్, సాయిలు,కార్తీక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వేకప్ వింటర్ రన్



**భిక్కనూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు భిక్కనూర్ సర్కిల్ సిఐ ఆధ్వర్యంలోని పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లో గల సిబ్బంది శనివారం ఉదయం వేకప్ నినాదం తో లింగుపల్లి చౌరస్తా నుండి తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ వరకు2.5k రన్ నిర్వహించారు. సౌత్ క్యాంపస్ విద్యార్థులు 30 మంది పాల్గొన్నారు. రన్ లో పాల్గొని ఉత్సాహపరిచి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రాజంపేట, దోమకొండ బిక్కనూర్ ఎస్సై సాయికుమార్, ఆంజనేయులు, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



**బిక్కనూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవలే నియామకమైన శ్రీరామ్ వెంకటేష్ ను బస్వాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. శనివారం ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. మండలంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని రానున్న ఎన్నికలను సమాయత్తం కావాలని కోరారు. నాయకులు సిద్ధ రాములు, జీవన్, ఎల్లం, చందు, లోకేష్, మల్లేశం, యాదగిరి, సోహేల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి

* ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డ

**భిక్కనూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు క్రీడలలో రాణించాలని బిక్కనూర్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. బస్వాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ 2024 పాటలపోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. విద్యార్థులు పాటల పోటీలలో మెరుగైన ప్రదర్శనను కనబరిచి గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యదర్శి దయాకర్ రెడ్డి, హెడ్మాస్టర్ జయదేవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భారీగా రేషన్ బియ్యం పట్టివేత

### నర్సాపూర్లో రేషన్ బియ్యం కలాకలం
### మూడు పూలు ఆరు కాయలుగా రేషన్ దందా

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఒకచోట నిల్వ ఉంచుకొని ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యంనీ అక్రమంగా తరలిస్తూ వ్యాపారాన్ని తమదైన రీతిలో మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు.నర్సాపూర్ లో రేషన్ బియ్యం శనివారం కలాకలం రేపింది.పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో భువనగిరి ప్రాంతానికి చెందిన కొందరు వ్యాపారులు నర్సాపూర్ లో స్థావరం ఏర్పాటు చేసుకుని అక్రమ దందాను తమదైన రీతిలో నిలకడ లేకుండా యదేచ్ఛగా దందకొనసాగిస్తున్నారు.శనివారం నర్సాపూర్ నుండి వేరొక ప్రాంతానికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాన్ని స్థానికులు గుర్తించి నర్సాపూర్ తాసిల్దార్ కి సమాచారం అందించారు. తక్షణమే రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫైజల్ మోకాపైకి చేరుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని,10 క్వింటల్లా రేషన్ బియ్యాన్ని స్వాధీన పరచుకున్నారు.అనంతరం ఆర్ఐ పంచనామ నిర్వహించి వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలించారు.





### తహసిల్దార్ వివరణ

తాసిల్దార్ శ్రీనివాస్ వివరణ కోరగా పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపుకు సిద్ధంగా ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐని మోకపైకి పంపించి వాహనాన్ని ,10 క్వింటల్లా రేషన్ బియ్యం స్వాధీనం పరచుకోవడం జరిగింది. పట్టుబడిన రేషన్ బియ్యం వ్యాపారి భువనగిరి ప్రాంతానికి చెందిన భాస్కర్ గా తెలిపారు.పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు వ్యాపారం చేస్తున్నారు. గ్రామాలలో రేషన్ బియ్యం లబ్ధిదారులకు మాత్రమే చెందాలి.ఇట్టి బియ్యాన్ని వ్యాపారులకు అమ్మిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**✻ మెదక్ జిల్లావిద్యాధికారి రాధాకిషన్...**

**పెద్ద శంకరంపేట్, ప్రజాజ్యోతి:** పెద్దశంకరంపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, వసతి గృహంతో పాటు మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉత్తులూరు ప్రాథమికోన్నత పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కూరగాయలను సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ కు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో కూరగాయలు, గుడ్లను వంటశాలను ఆహార పదార్థాలను, పరిశీలించడం జరిగిందన్నారు. ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ పాత్రలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని కస్తూర్బా గాంధీ వార్డెన్ కు విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కాలం చెల్లిన పదార్థాలు నియమించకూడదని సూచించారు. పాడైపోయిన కూరగాయలతో పాటు కాలం చెల్లిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించకూడదని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం ఎమ్మార్పీ సంపత్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన ద్వార స్థాపన..

**✻ పునర్నిర్మాణంలో భాగంగా చురుగ్గా కొనసాగుతున్న ఆలయ పనుల..**
**✻ తమిళనాడు శిల్పులచే నిర్మాణం పనులు...**
**✻ కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ...**



మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రధాన ద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల చే ఈ కార్యక్రమానికి నిర్వహించారు. సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం మంటపం మరియు గోపురం భాగం పాక్షికం గా దెబ్బతినడంతో ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని తొలగించి అదే స్థానంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో తమిళనాడు శిల్పులచే పునర్నిర్మాణ పనులు చేపట్టాడు. తమిళనాడుకు చెందిన 15 మంది శిల్పులు ఆలయ నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారు ఈ ఆలయంనిర్మాణంలో పూర్తిగా ఆళ్లగడ్డ నుండి తెప్పించిన కృష్ణశిల నల్లరాతిని వాడి నిర్మాణం చేపట్టడం విశేషం, తమిళ నాడు శిల్పులు ఆ రాతిని తమ నైపుణ్యాన్ని చాటి అందంగా మలిచి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే బాలాలయం నిర్మించి దాంట్లో వేణుగోపాల్ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామివారికి నిత్య పూజలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రతి ఏలా పెద్ద ఎత్తున వేడుకలు ఇరుపుతున్నారు. ఆలయ ధర్మకర్తలు స్వర్గీయ శేషాచారి పంతులు గారి కుమారులు తమ భుజాలపై వేసుకొని సొంత నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణంలో అధిక భాగం పనులు పూర్తయ్యాయని వచ్చే ఉగాది నాటికి పూర్తి నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు...

## ఆర్టిసి కార్గో డోర్ డెలివరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**✻ నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం..**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** తెలంగాణ ప్రభుత్వ సూచనల మేరకుజంట నగరాల్లో ఆర్టీసీ కార్గో ఇంటింటి డోర్ డెలివరీ సేవలు ప్రారంభం అయ్యాయని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం అన్నారు. నేడు మొదటి బుకింగ్ ను పెద్ద శంకరం పేట కు చెందిన ప్రముఖ శ్రీ గుడిచంద్రశేఖర్ పంతులు పంపినటువంటి పార్సెల్ ను బుక్ చేసి నల్లకుంట లోని చిదిరే విజయ్ కుమార్ శర్మ కి డోర్ డెలివరి కి పంపినట్లు స్థానికి ఆర్టీసీ కార్గో ఉద్యోగి శ్రీ వైద్యనాత్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వైద్య నాథ్ గారు మాట్లాడుతూ పెద్ద శంకరం పేట మండల ప్రజలు ఆర్ టి సి కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం



**✻ మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు**
**✻ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**✻ పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**
**✻ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**✻ మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పెద్ద శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి దేవత రూపాన్ని మానవ రూపంగ మార్చిన రేవంత్ రెడ్డి!

**✻అధికారంతో రేవంత్ రెడ్డికి కండ్లు మూసుకుపోయినయ్!**
**✻అధికారికంగా వేములవాడ కోడెలను తీసుకపో కోతకు అమ్ముకున్న అడిగే నాథుడే లేదు!**
**✻మండల సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర**



**చిన్నకోడూర్,డిసెంబర్ 7(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డికి కండ్లు మూసుకుపోయాయని అన్నుమిన్ను తెల్వకుండా పాలన చేస్తున్నాడని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర అన్నారు.శనివారం రోజు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ , కాముని ఉమేష్ చంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం ఉంది కదా అని కనులు మూసుకొని అన్ను మిన్ను తెలవకుండా పాలన సాగిస్తూ దేవత రూపాన్ని పోలి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చి మానవ రూపంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణకు అవమానకరమని అన్నారు. కెసిఆర్ తెలంగాణ గౌరవాన్ని సూచించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కిరీటం ఒక చేతిలో బతుకమ్మ .మరో చేతిలో వడ్ల. కంకి జొన్న కంకులతో. కూడిన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే యావత్ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా ప్రతి గ్రామంలో ఆ విగ్రహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి .అధికారం అడ్డుపెట్టుకొని తెలంగాణ గౌరవ ప్రదమైన బతుకమ్మ తీసి వేయడమే కాకుండా తెలంగాణ రాచరికన్ని సూచించే కిరీటాన్ని తొలగించడం కాంగ్రెస్ పార్టీ గుర్తును సూచించే విధంగా కేవలం హస్తం మాత్రమే ఉంచడం హేయమైన చర్యఅన్నారు. అంతేకాకుండా వేములవాడ క్షేత్రంలో ఉన్న కోడెలను అధికార అడ్డు పెట్టుకొని దేవదాయ శాఖ మంత్రి సహాయంతో వరంగల్ కు చెందిన వ్యక్తి కొండ సురేఖ అనుచరుడు గోశాల పేరుతో 60 కోడెలను తీసుకుపోయి నిర్దాక్షిణ్యంగా కోతకు అమ్ముకుంటే తూతూమంత్రంగా కేసు చేసి వదులుకున్నారు. తప్పితే సంబంధిత ఆలయ ఈఓ పైన సంబంధిత దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పైన కాని చర్యలు ఎందుకు తీసుకోరు ప్రశ్నించారు. దేవాలయ కోడెలు కోతకు అమ్ముకున్న విషయం రాష్ట్రవ్యాప్తంగా దవలాలముల వ్యాపిస్తే బిజెపి నిమ్మకు నీరెత్తనట్లుగా ఉండడం కాంగ్రెస్ బిజెపిలు చీకటి ఒప్పందంలో ఉన్నాయని తేటతెల్లం అయిందని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె ఆనంద్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, తీగుల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**- మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)** బంజారా సేవాలాల్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ , మెదక్ జిల్లా ఉమ్మడి బంజారా సేవాలాల్ సంఘ సమాచార కార్యదర్శి రాజు నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మించి ఫిబ్రవరి 15 నాటికి 286 సంవత్సరాలు అవుతుంది.కావున ఈ మహాత్ముని జయంతిని పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఫిబ్రవరి 15వ తేదీన సెలవు ప్రకటించాలన్నారు. భారత దేశంలో 15 కోట్ల పై చిలుకు గిరిజన లంబాడా భారతీయులు ఉన్నారని చెప్పారు.పూజించబడే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీన సేలువుదినం ప్రకటించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశ స్వతంత్రం కోసం మొగులాయిల తో పోరాడి ధర్మం కోసం గిరిజన లంబాడా జాతి కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులు సేవలాల్ మహారాజ్ తన దగ్గర ఉన్నటువంటి 3755 ఆవులను మేపుతూ హైదరాబాద్ సంస్థానంలో బంజారాహిల్స్ లకిడికాపూల్ మహారాజ్ గంజ్ వంటి ప్రాంతాన్ని పరిపాలించి అక్కడ ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా తన లంబాడా గిరిజన జాతి కోసం పనిచేసిన మహానుభావులు అని అన్నారు. అదేవిధంగా గోల్కొండ కోటలో ఉన్నటువంటి తొమ్మిదో దర్వాజా పేరు బంజారా దర్వాజా అని పిలువబడే ఆ దర్వాజా సేవలాల్ మహారాజ్ చేసిన కృషి ఫలితమే సేవలాల్ మహారాజ్ తన జాతి ధర్మం కోసం జీవితాన్ని అంకితం చేయడం జరిగిందని తెలిపారు. కనుక వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15 నాడు సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలువు దినంగా ప్రకటించాలి ఏలాంటి ఆప్షనల్ హాలిడే కాకుండా సెలవు దినమే ఉండాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గిరిజన లంబాడా నాయకులంతా ఉద్యమాలు నిర్వహించి సెలవు దినం కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన లంబాడా నాయకులు రవీందర్ నాయక్ ,లక్ష్మణ్ చౌహన్, రెడ్యా నాయక్ , లంబాడా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు సురేష్, విఠల్ నాయక్, సురేష్ నాయక్,దాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం



**✻ గత ప్రభుత్వం అభివృద్ధి గురించి పట్టించుకోలేదు**
**✻ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్:** సిద్దిపేట ఒక కన్ను నారాయణఖేడ్ ప్రాంతం ఒక కన్ను అని చెప్పి ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో పట్టించుకోని పాపాన పోలేదని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పట్టణంలోని టి యు ఐ ఎఫ్ డి సి ద్వారా 20 కోట్ల రూపాయల నిధులతో 15 వ వార్డులో (నెహ్రూనగర్ కాలనిలో) నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ మరియు ఎమ్మెల్యే.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం సిద్దిపేట ఒక కన్ను మరియు నారాయణఖేడ్ ప్రాంతం ఒక కన్ను అని ఆనాడు చెప్పిన మాజీ మంత్రి హరీష్ రావు నారాయణఖేడ్ ప్రాంతాన్ని మాత్రం అభివృద్ధిలో ఏమి చేయలేదు అన్నారు. ఉన్న నిధులన్నీ సిద్దిపేట తీసుకెళ్లి వారి ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు తప్ప ఇతర ప్రాంతాల వారు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. సింగూర్ లో ఉన్న నీళ్లు మాత్రం దోచుకెళ్లి వారి ప్రాంతాల్లో మాత్రం సస్యశ్యామలం చేసుకోనరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం ప్రజాపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రైతులందరికీ రుణమాఫీ చేశామని ఇంకా మిగిలిన రైతులందరికీ కూడా రుణమాఫీ చేస్తామని వారు అన్నారు. ప్రతిపక్షాలకు పని లేకపోవడంతో వారికి నోటికొచ్చినట్టు ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఇది సరైన సంస్కారం కాదని హితవు పలికారు పలికారు , ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ప్రతిరోజు ప్రభుత్వానిపైన బురదజలడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు సూచిలిస్తే స్వీకరిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మండ్లు, సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్,సత్యానారాయణ సెట్,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, అశోక్ రెడ్డి pacs చైర్మెన్,కట్టకింద సంజీవ రెడ్డి, షారుఖాన్, సుబుర్, ఫాయాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డగా వేల్పుగొండ పాఠశాల



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పే పాఠశాలలో కొందరు ఆకతాయిలకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పర్మిట్ రూమ్ గా తయారవుతున్నాయి. బయట ఎక్కడో కూర్చొని తాగితే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే పోలీసులు కేసులు పెడతారని ఆలోచనతో పాఠశాలనే మద్యం తాగడానికి ఆవాసాలుగా చేసుకుంటున్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానం అని మర్చిపోతూ పాఠశాలనే, స్మోకింగ్ స్పాట్లుగా మార్చేస్తూనారు. గతంలో గుర్తుతెలియని దుండగులు పాఠశాల కిటికీలు, దర్వాజాలు, బల్లలను విరగ్గొట్టి సౌండ్ బాక్సులు, అంప్లీవేయర్, కంప్యూటర్లు, దొంగతనం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా చేస్తున్నారు. విద్య కోసం కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం వాటిని సంరక్షించేందుకు వాచ్మెన్లను మాత్రం నియమించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారనే కనీస ఆలోచన చేయకుండా పాఠశాల ఆవరణలో సిగరెట్లు,మద్యం తాగడం చేస్తు ఆకతాయిలు జల్సాలు చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.



## ఏడుపాయల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం

**•మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్**

**పాపన్నపేట,డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):** ఆస్థి కన్నా ప్రాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.భక్తులు వనదుర్గ ప్రాజెక్ట్,మంజీర నీరు ప్రవహించే ప్రాంతాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు.శనివారం ఏడుపాయల (నాగ్సాన్ పల్లి) వనదుర్గమ్మ ఆలయ సమీపన పోలీస్ ఔట్ పోస్టును ఎస్పీ పున:ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.నీటి ప్రమాదాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టగా అప్పటి నుంచి ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు.కాగా ఒక ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్,ఇద్దరు మహిళా కానిస్టేబులతో పాటు పోలీసు సిబ్బంది వనదుర్గా క్షేత్రంలో అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తారని అన్నారు.ఆపద సమయంలో దగ్గరలో ఉన్నా కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది సైతం ఇక్కడ అందుబాటులో ఉంటారని తెలిపారు.మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అనునిత్యం నీటి వద్ద బోటింగ్,గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటే బాగుండేదని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో వి ద్యుత్ దీపాలు,సీసీ కెమెరాలు సక్రమంగా ఉండేటట్టు చూడాల్సిన బాధ్యత ఆలయ ఈఓ పై ఉందన్నారు. ఈసందర్భంగా మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీని వాస్ గౌడ్,ఏఎస్ఐ సంగన్న,కొల్చారం ఎసిఐ గౌస్,ఏడు పాయల ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## స్మశాన వాటిక పనులు ప్రారంభం

పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):
పరిగి పురపాలక పరిధిలో ని ఎస్సీ స్మశాన వాటిక పనులను శనివారం కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ తో కలిసి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ప్రారంభించారు. పరిగి



పురపాలక సంఘ పరిధిలోగల ఆరో వార్డుల్లో ఎర్రగడ్డ పల్లి సుల్తాన్ నగర్ కాలనీవాసులకు ఎస్సీ స్మశాన వాటిక పనులను 5 లక్షల రూపాయలతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్స్ వెంకటేష్, శ్రీనివాస్, నాయకులు మొగులయ్య, భీమన్న, యాదయ్య, నరేష్, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 14 వ వార్డులో పారిశుధ్య పనులు పరిశీలించిన కౌన్సిలర్

పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో శనివారం చేపట్టిన పారిశుధ్య పనులను వార్డ్




కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తో కలిసి పరిశీలించారు. వార్డులో ప్రజలకు రోగాలు రాకుండా డ్రైనేజీ శుభ్రం తోపాటు చెత్త చెదారం లేకుండా ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తాహేర్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం తోపాటు ఎటువంటి సమస్య వున్న తక్షణమే స్పందించి చర్యలు తీసుకునే విధంగా ఎల్లప్పుడు అందుబాటులో వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, కాలని వాసులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కోసం ఈ నెల 10న బహిరంగ విచారణ

**- రంగారెడ్డి కలెక్టరేట్ కు రానున్న విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్**

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):
ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ చైర్మన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఈ నెల 10 వ తేది ఉదయం 10: గం లకు ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ మరియు వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ రావడం జరుగుతుందని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి యన్ మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వికారాబాద్ జిల్లాకు కి చెందిన ఎస్సి సంఘ నాయకులూ, మేధావులు, పార్టీ నాయకులూ



ఎస్సి ఉప కులాల వర్గీకరణ పై తమ యొక్క అభిప్రాయాలను ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ కి అందజేయాలని తెలిపారు.

## ఘనంగా మల్లన్న జాతర

బషీరాబాద్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలంలో కొర్విచెడ్ గ్రామం శనివారం రోజు శ్రీ మల్లన్న జాతరకు



బషీరాబాద్, జీవన్గి,క్యాద్గిర,గంగ్వార్,నవల్గా,మసాన్ పల్లి , పలుగ్రామాల నుంచి భక్తులు పాల్గొని మల్లన్న దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.కొర్విచెడ్ గ్రామనుండి బోనాలు పల్లకి సేవ డోలు వాయిద్యాలతో మల్లన్న భక్తులు ఆలయానికి చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గుడి పూజారితో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, సంజీవరెడ్డి,శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారమే

- జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్
- ఉన్మాద చర్యను ఖండిస్తూ ఘన నివాళి

యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి): ఇటీవల జరిగిన కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారంతో పరువు కోసమే జరిగిన హత్య అని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని నందివనపర్తి జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఉన్మాద చర్యను ఖండిస్తూ నాగమణి చిత్రపటానికి సభ్యులంతా పూలమాలలతో నివాళి అర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడారు. మాల



కులస్థుడిని పెళ్లి చేసుకుందన్న నెపంతోనే జరిగిన హత్య అని దీన్ని కొన్ని కుల సంఘాలు ఆస్తి తగాదాగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ బాధితుడు శ్రీకాంత్ పైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కేవలం కుల వివక్షతో ప్రాణాలు తీయడం దుర్మార్గమని నిందితుడిని కఠినంగా శిక్షించాలని అన్నారు. శ్రీకాంత్ కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తెలగమల్ల నరేందర్, ప్రశాంత్, మరాఠి నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి

**- వాస్తవ పరిస్థితులను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలి**
**- అవకతలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది**
**- జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):
పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, ఏం పి ఓ లు, తహశీల్దార్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, ఎం పి ఓ లు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్



చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సుధీర్,సిరాజుద్దీన్ హౌసింగ్ ఏ ఈ. మహమ్మద్ ఖలీముద్దీన్, సయ్యద్ మొక్రంబాబా. డి ఇ లు,సాజిద్, ఎం. చందర్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆద్వర్యంలో పరిగి నియోజకవర్గంలో బైక్ ర్యాలీ

పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):
ఆరు గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని పరిగి బీజేపీ పార్టీ ఆద్వర్యంలో శనివారం





నియోజకవర్గం లోని అన్ని మండలాలు వారిగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ మహమ్మదాబాద్ నుండి ప్రారంభమై నంచర్ల గేట్, గండిడ్ మండలం కలుపుకొని అంతారం మీదుగా కులక్చర్ల చేరుకుంది. అక్కడ తిరిగి ప్రారంభంమైన ర్యాలీ చౌడపూర్ కులక్చర్ల మండలాలను కలుపుకొని కమూన్పల్లి మీదుగా మోత్కూర్ నుంచి దోమ మండలం కలుపుకొని బాస్ పల్లి నుండి రంగాపూర్ మీదుగా పరిగి చేరుకొని పరిగి పురవీధులలో కొనసాగింది. అనంతరం పరిగి ఎస్ వి గార్డెన్ ఎర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించే రోజులు దగ్గర ఉన్నాయని బీజెపి జిల్లా అధ్యక్షులు కూకట్ మాధవ్ రెడ్డి అన్నారు. స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని మాధవ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ముఖ్య నాయకులు ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, మేడ్చల్ జిల్లా ఇన్చార్జి గిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రహ్లాద రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు ఘనపురాం వెంకటయ్య, ఎ.వి రాములు, పెంటయ్య గుప్తా, రాము యాదవ్, యాదయ్య, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

దోమ డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) : తెలంగాణా రాష్ట్రం లో ని యువత లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సియం కప్ క్రీడల నిర్వాహణ లో భాగంగా మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పంచాయితీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు,మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు విధ్యార్థులకు శనివారం నాడు కబడ్డీ,వాలీబాల్ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది.ఆదివారం కూడా ఈ క్రీడా పోటీలు ఉంటాయని గ్రామంలోని యువకులు ఈ క్రీడలో





పాల్గొనవలసిందిగా తెలియజేశారు.క్రీడల వలన విధ్యార్థులలో యువకులలో శారీరకంగా మానసికంగా ఎదిగేందుకు గేమ్స్ ఉపయోగపడుతాయని,అదేవిధంగా గ్రామ స్థాయి లో నైపుణ్యం కనబరిచిన వారికి తర్వాత మండల,జిల్లా స్థాయి లో ఈ క్రీడ లో పాల్గొనడానికి అర్హత సాధిస్తారని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం తల పెట్టిన ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని విధ్యార్థులు,యువకులు వినియోగించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా విధ్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పీఈటి,ఉపాధ్యాయుల బృందం,మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాల కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి, బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు




ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, బుచ్చి మల్లి, బాల్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలలో ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నాయి

- ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :
కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నేడు ప్రజలు ఎంతో సంతోషంగా జీవనం గడుపుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం కావస్తున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశానుసారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లోని ఇంద్రానగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీశ్రీనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఇంటింటికి విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సంవత్సరం క్రితం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూడకుంటున్నామని అన్నారు. ఉచిత విద్యుత్తు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎంతో ఆదరాభిమానాలు పొందుతున్నాయని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :
ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత విషయంలో భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో



మెడ్విల్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ను అమీర్ పేట్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎన్ వాణి, మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ బి వంశీకృష్ణ, ఎం రాజరత్నం డిఎఫ్ఓ, డాక్టర్ సతీష్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రకారం ముఖ్యంగా మనుషులకు, వస్తువులకు ఇన్సూరెన్స్ చాలా అవసరమని, ఆరోగ్య రీతిగా మోటార్ వెహికల్స్, గృహ పరికరాలు, ప్రతిదానికి ఇన్సూరెన్స్ ఎంతో ముఖ్యమని జేబులో డబ్బు లేకున్నా మనకు ఇన్సూరెన్స్ ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇన్సూరెన్స్ వల్ల హాస్పిటల్ లో ఏ వ్యాధినైనా నయం చేసుకోవడానికి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో మేలు చేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడ్విల్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఈశ్వర్ రావు, కమిటీ సభ్యులు నాగేందర్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్లు పెంచ వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :
2024 ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు కూకట్ పల్లీ నియోజకవర్గం న్యూ శక్తి దివ్యంగుల సంస్థ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపిని న్యూ శక్తి వికలాంగుల సంస్థ అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి చిరంజీవి, సభ్యులు వారికి స్వాగతం పలికి ఈటెల రాజేందర్ ని సన్మానించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వారు వికలాంగులు, దివ్యంగులు కారని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికలాంగులను గౌరవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్లు వాటాను పెంచి మానసికంగా వారికి ధైర్యాన్ని ఇచ్చినటువంటి వ్యక్తి మన ప్రధానమంత్రి ని వారు తెలియజేశారు. గతంలో అనేకసార్లు దివ్యాంగుల సమస్యలపై నేను పోరాటం చేశానని, భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసా ఇస్తున్నాను అని తెలిపారు. తదనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. దివ్యాంగులకు వీల్ చైర్ లను, మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, ఇతర సంఘాల నాయకులు, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

### తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత

సుల్తానాబాద్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి): ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల సంఘం పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి అన్నారు. శనివారం ఆటో





డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఆటోల బంద్ నిర్వహించి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందించి మాట్లాడుతూ ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం బస్సు ఫ్రీ చేయడంతో రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఆటో, రోడ్డు టాక్సీలు కట్టాలని ఆటో డ్రైవర్ల పై ఒత్తిడి తేవడం ఇబ్బందిగా మారిందని మండలం లో దాదాపు 400 మంది డ్రైవర్లు ఆటోల పై ఆధారపడి జీవిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బండ సురేష్, పెగడ ఆంజనేయులు, కోటగిరి స్వామి, పల్లె శ్రీనివాస్, శనిగరపు అశోక్,సదయ్య, ఆకుల అరుణ్, లతోపాటు పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయానికి గడ్డి విరాళం

చొప్పదండి, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):
చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయానికి కొలిమి కుంట గ్రామానికి చెందిన తోట రాకేష్



ట్రాక్టర్ లోడు గడ్డిని విరాళంగా అందజేశారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో గత సంవత్సర కాలం నుండి గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలలో గోమాతకు గడ్డి ని అందజేసి గోమాత పై ఉన్న మమకారాన్ని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు మాట్లాడుతూ గోమాతకు గ్రాసాన్ని అందించిన కుటుంబానికి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా తోటరాకేష్ ను వారు ఆశీర్వదించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రా సాన్నిఅందించాలని కోరుతున్నారు.

## కనుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి,
సుబ్రహ్మమ్య స్వామి జన్మదినం సందర్భంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కళ్యాణ వేడుకలు వేదపండితులు పురాణం



మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణలు, కోలాహం మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారలకు ఓడి బియ్యం, చీరె సారెలు, కట్నకానుకలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లేర్ల శ్రీనివాస్ , తొడుపునూరి వేణు గోపాల్ , కార్పొరేట్ వంగళ శ్రీదేవి తదితరులు పాల్గోన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:
జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు నిరుపేదలు వైద్య చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి స్థానిక నాయకులు సమస్యను తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి మంజూరు కాగా జగిత్యాల పట్టణ 29 వార్డు కి చెందిన కే సునీల్ కు మంజూరైన 2లక్షల 50 వేలు ఎల్ ఓ సి,అయోధ్య గ్రామానికి చెందిన బి సరోజన 1 లక్ష



పదిఎల్చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . తక్షణమే స్పందించి ఎల్ 9 ఐడిమంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కౌన్సిలర్ లు కుసరి అనిల్,పంబాలరాంకుమార్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

సుల్తానాబాద్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)
క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం





కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వెంకటేశ్వరరావు మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి గారు మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు. డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని





మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతం
### అల్ఫోర్స్ లో ఘనంగా రెండో రోజు చండీ హెూమం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి)
విశ్వ శ్రేయస్సై, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో చండీమాత ఆశీర్వాదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో రెండవ రోజు అమ్మవారి యొక్క పారాయణ కార్యక్రమం చాలా వైభవంగా రిత్వికుల వేద గోష మధ్య శోభయమానంగా, దేదీప్యమానంగా జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించడం జరిగిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహింపబడుతున్నటువంటి శ్రీ శతచండీ మహాయాగం పురస్కరించుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతమని,అమ్మవారిని ఆరాధించిన వారికి తప్పనిసరిగా విశేషమైనటువంటి ఫలాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలపబడుతుందని చెప్పారు. అమ్మవారిని కేవలం మనదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో వివిధ నామాలతో, వివిధ రూపాలలో అమ్మవారిని కొలుస్తూ అష్టైశ్వర్యాలను పొందుతున్నారని అన్నారు. ప్రత్యేకంగా మన దేశంలో అమ్మవారిని శక్తి స్వరూపిణిగా కోలుస్తూ వారికున్నటువంటి బాధను తొలగించే విధంగా పారాయణాలు నిర్వహిస్తూ బాధల నుండి విముక్తి పొందుతున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు.ఈ క్రమంలో అమ్మవారి యొక్క శక్తితో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఒక గొప్ప సాంప్రదాయాన్ని పాటిస్తూ అమ్మవారి నామాలను కొలుస్తూ కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు..ఈ క్రమంలో శ్రీ శతచండి యాగంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలను చాలా వైభవోపేతంగా అమ్మవారు కృపాకటాక్షంలో సిద్ధించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.గోపూజతో ప్రారంభమై గురువందన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి పారాయణం మరియు చండీమాత హవనం చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క తీర్థ



ప్రసాదాన్ని స్వీకరించారు.అమ్మవారి విశేష కార్యక్రమాలను భాగంగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు అపూర్వఘట్టమైనటువంటి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా వేడుకగా దేదీప్యమానంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలను పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ విశ్వంజీ విశ్వగురు విచ్చేయుచున్నారని అనంతరం వారి అనుగ్రహ భాషణం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క ఆశీస్సులకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

## మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గంటల రేణుక ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలి

### వాసాల.శ్రీనివాస్ రావణ్,తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ చీఫ్ సెక్రటరీ

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై రెండు రోజుల క్రితం సోషల్ మీడియా వేదిక ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నానా బూతులు తిట్టిన మాల మహానాడు నాయకురాలు గంటల.రేణుకను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కరీంనగర్ అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్ ) లక్ష్మీనారాయణ ను కలసి తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ, ఎమ్మార్పీఎస్ వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వాసాల.శ్రీనివాస్ రావణ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సోషల్ మీడియా వేదిక ద్వారా కరీంనగర్ పట్టణానికి చెందిన మాల మహానాడు మహిళా నాయకురాలు గంటల.రేణుక మాదిగల ఆత్మగౌరవ చిహ్నమైన మందకృష్ణ మాదిగను అసభ్యకర పదజాలంతో నానా బూతులు తిడుతూ మాదిగల ఆత్మగౌరవం దెబ్బ తినేలా యావత్ మాదిగ జాతిని అవమానించేలా వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగిందని.అన్నదమ్ముల కలిసి ఉండే మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతూ ఎస్సీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ తన వ్యక్తిగత ఇమేజ్ ను పెంచుకునేందుకు మంద కృష్ణ మాదిగ పై సోషల్ మీడియా వేదిక ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసి కులాల మధ్య చిచ్చులు పెడుతున్న గంటల.రేణుక పై కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలని భీమ్ ఆర్మీ,



ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు చెంచాల.నవీన్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు,దండు.వరలక్ష్మి సీనియర్ మహిళా నాయకురాలు,కనకం.నరసింహులు,తదితరులు జిల్లా కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్ల పెంపు, గౌడ కులస్తుల హక్కులపై వినతి

చొప్పదండి ,డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):
కరీంనగర్ కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వేంకటేశ్వర రావును ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో జిల్లా గౌడ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు.సమగ్ర కుల గణన పై అభిప్రాయ సేకరణ లో భాగంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపు, గౌడ కులస్థుల హక్కుల పై వినతి పత్రంలో పేర్కొన్నారు. డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి: కల్లుగీత కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి. గౌడ కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలి. గీత కార్మికుల కోసం ప్రతి గ్రామంలో 10 ఎకరాలు కేటాయించి వన మహోత్సవం ద్వారా తాటి, ఈత చెట్లను ప్రభుత్వం అందించి వనం పెంచడానికి సహకరించాలి. తాటి ఈత నర్సరీలను ఏర్పాటు చేయాలి. మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు గత ప్రభుత్వం చేసిన 10 శాతం ఉన్న రిజర్వేషన్ లను పెంచాలి. 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు పెన్షన్లు అందించాలి. గత కొద్ది సంవత్సరాలుగా ఆగిన పెన్షన్లు కొత్తవారికి అందించాలి.
కల్లు గీత కార్మికులకు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మోపెడ్ లను అందించాలి. ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో నీరా కేఫ్ లను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. గౌడ నిరుద్యోగ యువతకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలు ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి హరికుమార్ గౌడ్,జిల్లా గౌడ సంఘం జిల్లా కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, తాల్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర ముత్తయ్య గౌడ్,జిల్లా బిసి సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు దూలం అంజన్న గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మ ఈశ్వర్ గౌడ్,మండల అధ్యక్షులు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పురుషోత్తం అశిష్ గౌడ్,తాళ్ళపల్లి మహేష్ గౌడ్, సాగర్ గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.





## గౌరవ డాక్టరేట్ పొందిన బోదనపు నటరాజ్

రాయికల్,నవంబర్ 7,ప్రజాజ్యోతి
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనేట్



మెంబర్ డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్ గారి చేతులమీదుగా అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్ట కృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ ను అందించడం జరిగింది. చిన్నతనం నుండే పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం,ఎం.ఏ. తెలుగు,ఎం.ఏ.సమాజ శాస్త్రం, బి.ఇడి.,ఎం.ఇడి.,ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ,అటు కళలోను,ఇటు కులవృత్తిలోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు సామాజిక చైతన్య గీతాలు,ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా,పాటలు ఆలపిస్తూ గాయకుడిగా,లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా,కళాశాలలో ఉపన్యాసకులుగా,వృత్తి కళాకారునిగా, చిత్రకారునిగా,బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు,ఉపన్యాసకులు, మేధావులు,గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ,అభినందనలు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ కి సన్మానం

### అభినందించిన నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

జమ్మికుంట, డిసెంబర్07,ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్రంలో రెండు నెలల క్రితం నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కాగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శాలువతో సత్కరించి అభినందించారు.. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని అన్నారు.. యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు... కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వొడితల ప్రణవ్,కి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి..

హుజురాబాద్, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి :
వెలమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వెలమ కుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయంలో



వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెలమ కుల నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకు మాజీ సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన సాధించిన తెలంగాణ ఫలాలను అనుభవిస్తూ వెలమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న వెలుమ నాయకులు ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకువచ్చి పార్టీ నుండి సస్పెండ్ చేసే విధంగా కృషి చేయాలని కోరారు. బేషరతుగా వెలమ కులస్తులకు క్షమాపణ చెప్పకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త వర్ధినేని రవీందర్ రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, పమ్మిడి జగన్మోహన్ రావు, కళ్లెపు మోహన్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘవరావు, పొన్నగంటి శ్రావణ్ రావు, మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు, సాగి వీరభద్రరావు, కళ్లెపు సుధాకర్ రావు, బొంత మాధవరావు, తక్కల్లపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డుతో పాన్‌కార్డు లింక్ చేసుకోవాలి

ఇల్లందు/ డిసెంబర్ 7( ప్రజాజ్యోతి) : 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు ఆధార్ కార్డుతో పాన్ కార్డు లింక్ ను డిసెంబర్ 31 వరకు పూర్తి చేసుకోవాలని ఏరియా జిఎం వీసం కృష్ణయ్య తెలిపారు.



శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎవరైతే ఆదాయపు పన్ను రిటర్న్స్ పొందుపరిచేందుకు అవకాశం కోల్పోయి ఉన్నారో, వారికి చివరి అవకాశంగా ఆధార్ కార్డు తో వారి పాన్ కార్డు లింక్ చేసుకున్న అనంతరం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 139(4) ప్రకారం బిలేటెడ్ టాక్స్ రిటర్న్స్ పొందుపరచడం జరుగుతుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంభందించిన అర్హత కలిగిన రిఫండ్ క్లెయిమ్స్ పొందవచ్చని పేర్కొన్నారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐఐటి, ఐఐఎంలలో ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్



ఇల్లందు/డిసెంబర్ 7( ప్రజాజ్యోతి)

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్.సి.డబ్ల్యూ.ఏ. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను భారతదేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలుగా పేరొందిన ఐఐటి, ఐఐఎంలలో ఉద్యోగుల పిల్లలు ఎవరైనా అడ్మిషన్ పొందినచో వారు ప్రతి సంవత్సరం చెల్లించవలసిన ట్యూషన్ ఫీజును సింగరేణి సంస్థ ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ద్వారా చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏరియా జిఎం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ రియంబర్స్మెంట్ ను సంబంధిత కోర్సు ప్రతి విద్యా సంవత్సరానికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ రియంబర్స్మెంట్ ను పొందుటకు 2025 జనవరి 31 లోగా సంబంధిత అధికారి ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు ఐఐటి, ఐఐఎంలో పొందిన అడ్మిషన్ లెటర్, ట్యూషన్ ఫీజు రసీదును జతపరచాలని సూచించారు.

## అధికారుల హామీతో దీక్ష విరమణ

జూలూరుపాడు/డిసెంబర్ 7( ప్రజా జ్యోతి ) :

గత మూడు రోజుల నుంచి చెరువులు, కుంటలు ఆక్రమణలను తొలగించాలంటూ



జూలూరుపాడు మండల కేంద్రం వద్ద బి .ఎస్ .పి, మాల మహానాడు, గోర్ బంజారా పోరాట సమితి నాయకులు దీక్ష చేస్తున్న విషయం విధితమే. శనివారం ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ.డి బాబురావు, డి.ఈ కిషోర్ లు దీక్ష చేస్తున్ననాయకుల వద్దకు వచ్చి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు ఆక్రమణలపై విచారణ జరిపించి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు దీక్షను విరమించారు.

## డబల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపు ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకత పాటించాలి

భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక(జేఏసీ )నాయకుల డిమాండ్

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 7(ప్రజాజ్యోతి ):

భద్రాచలం పట్టణంలోని నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపు ప్రక్రియలో రెవెన్యూ అధికారులు ఏజెన్సీ ప్రాంత నిబంధనలు, పారదర్శకత పాటించడం లేదని భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు మండిపడ్డారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసి నాయకులు మాట్లాడుతూ గతంలో లబ్ధిదారుల్ని ఎంపిక చేసి, వారికి ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ గృహాలు కేటాయింపు జరగలేదు. కానీ కరకట్ట నిర్మాణంలో నిర్వాసితులు అవుతున్న వారికి డబల్ బెడ్ రూమ్ లు గృహాలు కేటాయింపు పేరుతో, వారితోపాటు కొంతమంది అనర్హులను అక్రమంగా జాబితాలో చేర్చి గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు అన్యాయం చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే ఈరోజు పీసా నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అనుమతి లేకుండా భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఎలాంటి సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు శనివారం ఉదయం 8:00 గంటల సమయంలో గ్రామసభ నిర్వహించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికార్ల కు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్యవేదిక నాయకులు పూనెం వీరభద్రం,పాయం రవివర్మ, ముర్ల రమేష్ దొర, జగ్గా పుల్లయ్య, కు%శీ%జా శ్రీను, కొమరం భద్రమ్మ, నరసింహారావు ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 7(ప్రజాజ్యోతి ) :

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలో స్థానిక



అయ్యప్ప కాలనీలో పట్టణ అధ్యక్షుడు డేగల శివ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళితుల తలరాత మారలేదని అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాలు 42 లక్షల రూపాయలతో సాంక్షన్ అయి నాలుగు సంవత్సరాలు కాలమైన ఇప్పటివరకు కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తికాలేదాని, దీని మీద జిల్లా కలెక్టర్ కాంట్రాక్టుల మీద చర్యలు తీసుకోకపోతే మాల మహానాడు నుంచి నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి సాత్విక్, బర్ల రామకృష్ణ, శాంతి రాజు, డేగల వంశి, డేగల పద్మారావు, తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం/ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :

ఈ నెల తొమ్మిది నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రూ 2 లక్షల లోపు రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను ప్రశ్నించనున్నట్లు తెలిపారు

# ఆహా.. ఏమి రుచి... తినరా మై మరిచి...

### జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పెంచిన మెనూ హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

కొత్తగూడెం /డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందనేది ప్రభుత్వం నిజం చేసింది. గిరిజనుల విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించేందుకు ఒక అడుగు ముందుకు వేసింది. వెరసి జిల్లాలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం మెనూ పెంచి వాళ్ల సంపూర్ణ ఆరోగ్యం కోసం శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే చాలి చాలని మెనూతో అనేక అవస్థలను ఎదుర్కొన్న విద్యార్థుల కోసం ఈ ఏడాది దూర దృష్టితో ప్రభుత్వం పాత మెనూతో పాటు రేట్లను పెంచి కొత్త మెనూను ప్రవేశ పెట్టింది. ప్రవేశ పెట్టిన మెనూను డిసెంబర్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారి చేసింది. గతంతో పోల్చుకుంటే 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి రూ. 950 ఖర్చు పెట్టింది. ఈ ఏడాది ఒక్కో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1330 ఖర్చు పెడుతుంది. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గతంలో రూ. 1100 ఉండగా ఈ ఏడాది ఒక్క విద్యార్థికి 1540 రూపాయలను కేటాయించింది. అంతటితో ఆగకుండా గిరిజన కళాశాల విద్యార్థులకు పాత మెనూ ప్రకారం ఒక్క విద్యార్థికి రూ. 1500 ఉండగా ప్రస్తుతం పెంచిన మెనూ ప్రకారం రూ. 2100 పెంచింది. పెంచిన మెనూ ప్రకారం తప్పనిసరిగా గిరిజన ఆశ్రమ పాఠశాలతో పాటు సంభందిత కళాశాలలు కూడా తప్పకుండా మెనూ పాటించేందుకు సంభందిత ఉన్నత అధికారులు క్రమం తప్పకుండా పర్యవే క్షించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. కొత్త మెనూ ప్రకారం ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సంభందిత వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసింది.

**అబ్బుర పరిచే మెనూ... ఆహా ఏమి రుచి...**



గత పాత మెనూ ప్రకారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం పూటనే చికెన్ తో భోజనం పెట్టాల్సి ఉంది. ఆ మెనూ ప్రకారం ఒక్క విద్యార్థికి నెల రోజుల వ్యవధిలో సుమారు 500 గ్రాములు చికెన్ పెట్టాల్సి ఉంది. అయితే ఈ నాటి ప్రభుత్వం బుధవారం రాత్రి కూడా చికెన్ పెట్టాలని నిభంధనను జారీ చేసింది. కొత్త మెనూ ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి 800 గ్రాముల చొప్పున చికెన్ వడ్డించాల్సి ఉంది. దీంతో పాటు గిరిజన కళాశాలలో నెలకు నాలుగు సార్లు విద్యార్థికి 600 గ్రాముల చొప్పున చికెన్ వడ్డించాల్సి ఉండగా ఈ ఏడాది నెలకు 8 సార్లు చొప్పున ఒక్కో విద్యార్థికి కెజి చికెన్ తగ్గకుండా పెట్టాల్సి ఉంది.

**భద్రాద్రి జిల్లాలో 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలు ...**

**విద్యార్థుల సంఖ్య 14 వేలు**

విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వడ్డించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విద్యా కమిటీ ద్వారా



రూపు దిద్దుకున్న కొత్త మెనూను అమలు చేసేందుకు ఒక వైపు శ్రీకారం చుడుతూనే మరో వైపు మాంసాహారం భోజనంతో పాటు పోషక విలువలతో కూడిన మెనూను అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో విద్యార్థికి ఉదయం పూటనే అల్పాహార విందుగా పోషక విలువలతో కూడిన పండ్లు , గుడ్లు, పాలు సరఫరా చేసింది. ఈ ఏడాది పెంచిన మెనూతో పాటు రాగి మాల్ట్ తో పాటు బూస్ట్ పాలు, ఇడ్లి, బొండాలతో పాటు అటుకులతో కూడిన ఉప్మాతో పాటు స్వీట్ రూపాన పల్లి చెక్కను విద్యార్థులకు అందించనుంది. ప్రస్తుత ఐటిడి ఏ డిడి పర్యవేక్షణలో సుమారు 20 వేల మంది విద్యార్థులు ఈ కొత్త మెనూను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు.: డిడి మణెమ్మ**

విద్యార్థులను దృష్టి లో పెట్టుకుని ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన, పెంచిన మెనూను తప్పని సరిగా ఆశ్రమ పాఠశాలలో అమలయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు పాటించకపోతే వారిపై ఎలాంటి చర్యలకైనా పూనుకోక తప్పదని ఐటిడిఏ డిడి మణెమ్మ హెచ్చరించారు. పెంచిన మెనూను అమలు అయ్యే విధంగా ఆశ్రమ పాఠశాల పరిసరాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు , మేథావులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని కోరారు. ఈ ఏడాది పెంచిన మోనూతో గిరిజన విద్యార్థుల మోములో వికాసం వెల్లి విరుస్తుంది.

## నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సారథినగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునికీకరించిన సారథినగర్–మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాలని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్రణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు.పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదేరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు.ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పరచుకొని, పట్టణాల అభివృద్ధి చేయాలని, రోడ్లు, వీధి వ్యాపారులు, వసతులు, గ్రీన్ స్పేస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పట్టణంలో ప్రతి సౌకర్యం అద్భుతంగా అందించాలని, ఆసుపత్రుల్లో చికిత్స, డాక్టర్ల వ్యవహారశైలి, అందుబాటులో మందులు, రోగులకు సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టీచర్ల హాజరు అన్ని అంశాలపై దృష్టి పెట్టామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కుపై దృష్టి పెట్టి, ప్రజలు సందర్శించేలా ప్రణాళిక చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని, 12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు. ఇది అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

### కబడ్డీ ఆడిన ఎంఈఓ. సూపర్డెంట్.

కారేపల్లి, డిసెంబర్7, ప్రజా జ్యోతి :

గ్రామీణ ప్రాంతంలో క్రీడ నైపుణ్యాలు వెలికి తీయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కప్ టోర్నమెంట్ శనివారం కారేపల్లిలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రారంభమైంది. మండల విద్యాశాఖ అధికారిడి. జయరాజు, ఏంపిడిఓ ఆఫీస్ సూపరిండెంట్ ఏమ్.రమేష్ లు మొదటగా స్నేహపూర్వకమైన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పరిచయ కార్యక్రమం అనంతరం మండల విద్యాశాఖ అధికారి జయరాజు, సూపరిండెంట్ రమేష్ లు కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె నుంచి నైపుణ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో మహిళలు, పురుషులకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 7, 8 వ తేదీలలో రెండు రోజులు గ్రామ పంచాయతీ స్థాయి, 10, 11, 12 తేదీలలో మూడు రోజులపాటు మండల స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు ఆరు రోజులపాటు జిల్లా స్థాయి, 27వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు ఏడు రోజులపాటు రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారందరూ ఈ పోటీలలో పాల్గొని తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి, అప్పాయిగూడెం కార్యదర్శి కృష్ణవేణి, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 7(ప్రజాజ్యోతి ) :

పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలనీ,అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్



ఇండ్లు కేటాయించాలనీ,లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలనీ సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా అధికారులు హడావిడిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైనది కాదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారం లేకుండా హడావిడిగా కొద్దిమంది ఎంపిక చేసిన వారితో గ్రామసభ జరపటంతో అధికార పార్టీ నాయకులతోపాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని అటువంటి వాటికి తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అర్హులైన పేదవారికి డబల్ బెడ్ రూములు ఇండ్లు మంజూరు చేయాలి

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 7(ప్రజాజ్యోతి ):

దళిత, గిరిజన, బిసి, ఓసి, వికలాంగులకు అర్హులైన పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావుని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ కోరారు. ఈ సందర్భంగా దాసరి శేఖర్



మాట్లాడుతూ భద్రాచలంలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూములు అర్హులైన పేదవారికి ఇవ్వాలని గతంలో కూడా 88 డబల్ బెడ్ రూమ్ లు అమ్ముకోవడం అధికారులు జరిగిందని, ఇప్పుడు ఆపరిస్థితి రాకుండా చూడాలని అనర్హులకు అందకుండా ఇల్లులు ఉండి డబ్బున్న వారే కొనుకుంటున్నారని, డబుల్ బెడ్ రూములు మంజూరు చేసుకున్నాక అద్దెలకిచ్చుకుంటున్నారని అన్నారు. ఇకనైనా పేదవారికి ఇవ్వకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నిర్వహిస్తామని దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, చిట్టిబాబు దేవరాజ్, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

**మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు**

**పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన**

పాలేరు డిసెంబర్07 ప్రజా జ్యోతి:

సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,





సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

